


ఎన్నికలకు నగారా



నేడే నోటిఫికేషన్ విడుదల

ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లు స్వీకారం

- 25వ తేదీ వరకూ అవకాశం
- ఉపసంహరణకు 29వ తేదీ వరకూ గడువు
- లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్లు కలెక్టరేట్‌లో స్వీకరణ
- ఆన్‌లైన్‌లోనూ దాఖలుకు అవకాశం

విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి):

ఎన్నికల కదన రంగానికి గురువారం నగారా మోగుతోంది. వచ్చే నెల 13వ తేదీన నిర్వహించనున్న ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ జారీచేయనున్నది. ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. అభ్యర్థులు పాటించాల్సిన విధి విధానాలను ముందే వెల్లడించింది.

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం నుంచి ఈనెల 25వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. జిల్లాలో గల ఒక పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్లు జిల్లా కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్



ఎన్నికల సిబ్బందికి ఇచ్చే మెటీరియల్ బ్యాగు చూపిస్తున్న జేసీ మయూర్‌అశోక్

ఎ.మల్లికార్జున స్వీకరిస్తారు. ఆ సమయంలో అభ్యర్థితోపాటు మరో నలుగురిని మాత్రమే లోపలకు అనుమతిస్తారు. మిగిలిన వారిని కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో ఆపేస్తారు. అలాగే నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థి తరపున మూడు వాహనాలను అనుమతిస్తారు. గుర్తింపుపొందిన రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థి అయితే నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఒకరు బలపరచాలి. అయితే బలపరిచే వ్యక్తికి ఓటు ఉండాలి. ఇండిపెండెంట్ అయితే పది మంది ఓటర్లు బలపరచాలి. లోక్‌సభకు ... మిగతా 6వ పేజీలో

నామినేషన్ల స్వీకరించే కార్యాలయాలు	
లోక్‌సభ :	
విశాఖపట్నం లోక్‌సభ స్థానం	కలెక్టర్ కార్యాలయం
అసెంబ్లీ :	
1. భీమిలి	భీమిలి ఆర్డీవో కార్యాలయం
2. విశాఖ తూర్పు	కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్
3. విశాఖ దక్షిణ	మహారాణిపేట తహసీల్దార్ కార్యాలయం
4. విశాఖ ఉత్తరం	సీతమ్మధార తహసీల్దార్ కార్యాలయం
5. విశాఖ పశ్చిమ	జీవీఎంసీ జోన్-5 కార్యాలయం, జ్ఞానాపురం
6. గాజువాక	గాజువాక తహసీల్దార్ కార్యాలయం
7. పెందుర్తి	పెందుర్తి తహసీల్దార్ కార్యాలయం

నామినేషన్ల స్వీకరణకు విస్తృత ఏర్పాట్లు

- ఒక్కొక్కరు నాలుగు సెట్లు దాఖలు చేయవచ్చు
- పరిశీలనకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు
- కలెక్టరేట్ ప్రాంగణంలోకి అభ్యర్థి సహా ఐదుగురికి, మూడు వాహనాలకు మాత్రమే అనుమతి
- సమస్మాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి):

సార్వత్రిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ విడుదలవుతున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకారానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. బుధవారం తన ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేషన్ల దాఖలు చేసేందుకు అభ్యర్థితోపాటు ఐదుగురిని, మూడు వాహనాలను మాత్రమే కలెక్టరేట్ ప్రాంగణంలోకి అనుమతిస్తామన్నారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చునని, నామినేషన్ల పరిశీలనకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటుచేశామన్నారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులకు అవసరమైన సమాచారంతో కూడిన కిట్ అందజేస్తామన్నారు. నామినేషన్లు దాఖలు చేసే ముందు ఆర్వోలు ఒకసారి పరిశీలించి ఇంకేమైనా డాక్యుమెంట్లు కావాలా?...అనేది అభ్యర్థికి చెబుతారని, వాటిని ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపు సమర్పించాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థి ప్రమాణం చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే అభ్యర్థి తరపున మరొకరు కూడా నామినేషన్లు దాఖలు చేయవచ్చునని, అయితే అప్పుడు కూడా ఒకరోజు అభ్యర్థి వచ్చి ప్రమాణం చేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థికి సంబంధించి ఏమైనా క్రిమినల్ కేసులు ఉంటే వాటి వివరాలను పత్రికల్లో మూడుసార్లు పబ్లిష్ చేయించాలన్నారు. నామినేషన్లు ప్రక్రియ పూర్తయిన తరువాత అదేరోజు అభ్యర్థుల వివరాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు 50 శాతానికి మించి పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుచేసి వాటిని కలెక్టరేట్‌లోని కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం చేస్తామన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో 293 పోలింగ్ కేంద్రాల్లో ... మిగతా 6వ పేజీలో

పోస్టల్ ఓటింగ్‌లో మార్పులు



ఈసారి సర్వీస్ ఓటర్లకు మాత్రమే అవకాశం

- ఉద్యోగులు, పోలీసుల కోసం 5,6 తేదీల్లో ఏయూలో ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌లు ఏర్పాటు
- ఇంటి వద్ద నుంచి ఓటు వినియోగించుకునేందుకు 85 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు అవకాశం
- నేటి నుంచి సర్వే
- జిల్లాలో 25 వేల నుంచి 30 వేల మంది వృద్ధులు, 3,200 మంది దివ్యాంగులు ఉంటారని అంచనా

విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి):

పోస్టల్ ఓటింగ్ విధానంలో ఎన్నికల సంఘం మార్పులు చేసింది. కేవలం సర్వీస్ (త్రివిధ దళాల్లో పనిచేసే వారికి) మాత్రమే ఈసారి పోస్టల్ ద్వారా ఓటింగ్‌కు అవకాశం ఇచ్చింది. సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, పోలీసులు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి నేతృత్వంలో ఏర్పాటుచేసే ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో సర్వీస్, ఉద్యోగులు, వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

జిల్లాకు చెందిన సుమారు మూడు వేల మంది సర్వీస్ సెక్టార్‌లో పనిచేస్తున్నారు. వారు ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లుచేస్తున్నారు. నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన అనంతరం అంటే ఈనెల 29వ తేదీన బరిలో అభ్యర్థులు ఎవరన్నది తేలనున్నది. ఆ మరుసటిరోజు సర్వీస్ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా సంబంధిత యూనిట్ అధికారులకు ఆన్‌లైన్‌లో సమాచారం పంపుతారు. యూనిట్ అధికారి సూచన మేరకు అక్కడ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకుని బ్యాలెట్ పత్రాన్ని పోస్టల్ ద్వారా జిల్లాకు పంపుతారు. కాగా జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, లోక్‌సభకు జరగనున్న ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్‌లో ఓటు వేసే విధానాన్ని ఈ పర్యాయం రద్దు చేశారు. జిల్లాలో సుమారు 14,500 మంది ఉద్యోగులకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వినియోగించుకునేలా ఏర్పాట్లుచేస్తున్నారు. వచ్చే నెల ఐదో తేదీన రెండో విడత శిక్షణ తరగతులు ఉన్నాయి. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారికి పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేస్తారు. ఐదో తేదీతోపాటు ఆరో తేదీన కూడా ఓటు వేసుకునేందుకు అవకాశం ఇవ్వనున్నారు. ఇక్కడ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పర్యవేక్షించేలా అవకాశం ఇస్తారు. వచ్చే నెల పోస్టల్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సంప్రదాయాన్ని రద్దు చేశారు.

నేటి నుంచి వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు కోసం సర్వే

- వచ్చేనెల ఏడోతేదీన ఇంటి వద్దే ఓటింగ్

85 ఏళ్ల దాటిన వృద్ధులు, 40 శాతం ... మిగతా 6వ పేజీలో

జనసేన అభ్యర్థులకు బీ ఫారాలు


జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నుంచి బీ ఫారాలు అందుకుంటున్న (కుడి నుంచి ఎడమకు) కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేశ్‌బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): జనసేన నుంచి పోటీ చేస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్ (విశాఖ దక్షిణం), పంచకర్ల రమేశ్‌బాబు (పెందుర్తి), కొణతాల రామకృష్ణ (అనకాపల్లి), సుందరపు విజయకుమార్ (ఎలమంచిలి)లకు పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం బీ.ఫారాలు అందజేశారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం



సీతారాముల కల్యాణ మహోత్సవాలను జిల్లా అంతటా బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయాల్లో సీతారాముల ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, పసిడి ఆభరణాలతో వధూవరులుగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. రామాలయాలన్నీ 'జై శ్రీరామ్' నినాదాలతో మార్మోగాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు పలుచోట్ల సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.

- Iలో

విశాఖ ఉక్కుపై ఉలకడు.. పలకడు!

కర్మాగారం పరిరక్షణకు జగన్ చేసింది శూన్యం

మొక్కుబడిగా కేంద్రానికి లేఖ.. ఆపై మౌనం - 12లో

బీసీ స్టడీ సర్కిల్ నిర్వీర్యం!

- గతంలో ఏటా వందలాది మందికి పోటీ పరీక్షల్లో ఉచితంగా శిక్షణ
- నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో బోధన
- శిక్షణ కాలంలో భృతి
- వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నీ బంద్... చివరి ఆరు నెలల్లోనే కాస్త హడావుడి


బీసీ స్టడీ సర్కిల్ ఉంటున్న బిల్డింగ్ (బోర్డు కూడా సరిగా లేని వైనం)

విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి):


బీసీ స్టడీ సర్కిల్...ఒకప్పుడు పోటీ పరీక్షలకు శిక్షణ కోసం వచ్చే విద్యార్థులతో కళకళలాడుతుండేది. వైసీపీ ప్రభుత్వ హయాంలో వెలవెలబోతోంది. ఒకప్పుడు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా వందలాది మంది నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసేది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వస్తే.. బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సదరు నోటిఫికేషన్‌కు అనుగుణంగా ఉచిత శిక్షణను ప్రారంభించేది. రాత పరీక్ష ద్వారా నిరుద్యోగ యువతను ఎంపిక చేసి...వారికి కొంత భృతి అందించడంతోపాటు సీనియర్ ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను ఇప్పించేది. గడిచిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఏటా కనీసం ఐదు వేల నుంచి ఆరు వేల మంది ఉచిత శిక్షణ తీసుకునేవారు. అంటే, టీడీపీ ప్రభుత్వ హయాంలో సుమారు 30 వేల మంది వరకు నిరుద్యోగ యువత పోలీస్, డీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-2, సివిల్ సర్వీస్ వంటి పోటీ పరీక్షలకు ఈ కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. వందలాది మంది ఉద్యోగాలు పొందారు. అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ స్టడీ సర్కిల్ నిర్వీర్యమైపోయిందనే చెప్పాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా స్టడీ సర్కిల్‌కు ప్రభుత్వం నిధులను నిలిపివేసింది. అదే సమయంలో గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయలేదు. దీంతో స్టడీ సర్కిల్‌లో శిక్షణ ఇప్పించే అవకాశం కూడా ఏర్పడలేదు. ఎన్నికల ఏడాది కావడంతో గ్రూప్-1, గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అలాగే, జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ ... మిగతా 6వ పేజీలో

జన కేతనం

- దేశం కంచుకోట సాత్
- అక్కడ నుంచి ఏడు సార్లు ఎమ్మెల్యేలు
- నాడు నియోజకవర్గ కేంద్రంగా రేవిడి - 8లో

నేడు భీమిలిలో గంటా నామినేషన్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)



భీమిలి నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు గురువారం నామినేషన్ వేస్తున్నారు. ఎంవీపీ కాలనీలోని తన ఇంటి వద్ద ఉదయం 10.54 గంటలకు నామినేషన్‌పై సంతకాలు చేసి, భీమిలి బయలుదేరి వెళతారు. ఆయనతో పాటు విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, టీడీపీ నాయకులు కోరాడ రాజబాబు, జనసేన నాయకులు పంచకర్ల సందీప్, ఇతర నాయకులు ఉంటారు. మధ్యాహ్నం ఒంటి గంటకు భీమిలిలో నామినేషన్ సమర్పించి, అక్కడికి సమీపంలోని ఎనిమిది ఎకరాల్లో భారీ సమావేశం నిర్వహిస్తున్నారు.



వీక్లీ ఆఫ్‌లు మూన్నాళ్ల ముచ్చటే!

- ఖాకీలకు హ్యాండిచ్చిన జగన్
- అధికారంలోకి వస్తే పోలీస్ శాఖలో వీక్లీ ఆఫ్ తీసుకునే విధానం తీసుకువస్తానని హామీ
- పది నెలలు అమలుచేసి తర్వాత ఎత్తివేత
- నెలనెలా దాచుకున్న జీపీఎఫ్ డబ్బుల కోసం ఎదురుచూపులే
- పోలీసుల్లో తీవ్ర అసంతృప్తి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోగా సీపీఎస్‌ను రద్దు చేస్తామని చెప్పి, ఆ తరువాత నాలుక మడతేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి పోలీస్ సిబ్బందికి ఇచ్చిన మాట కూడా తప్పారు. పోలీసులకు వీక్లీ ఆఫ్ ఇస్తామని చెప్పిన జగన్ కొంతకాలం అమలు చేసి, ఆ తర్వాత ఎత్తేశారు.



నగర పోలీస్ కమిషనరేట్‌లో కానిస్టేబుల్ నుంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకూ సుమారు 3,500 మంది పనిచేస్తున్నారు. వీరంతా నిత్యం విధి నిర్వహణలో ఉండాల్సిందే. అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు అధికారిక సెలవులు, వారాంతపు సెలవులు ఉన్నప్పటికీ పోలీస్ శాఖలో మాత్రం వాటిని పొందే అవకాశం ఉండదు. నిత్యం పని ఒత్తిడిలో మునిగితేలే తమకు కూడా వారంతాపు సెలవు ఇవ్వాలంటూ పోలీస్ శాఖలో చాలాకాలంగా డిమాండ్ ఉంది. 2019 ఎన్నికల సమయంలో నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీస్ శాఖలో కూడా వారాంతపు సెలవులు అమలుచేయాల్సిన అవసరం ఉందని, తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తానని హామీ ఇచ్చారు. దీంతో చాలామంది పోలీసులతోపాటు వారి కుటుంబ సభ్యులు కూడా గత ఎన్నికల్లో వైసీపీకి మద్దతుగా నిలిచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే కానిస్టేబుల్ నుంచి సీఐ స్థాయి వరకూ వారాంతపు సెలవు తీసుకునే వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. దీనిప్రకారం పోలీస్ శాఖలో ఏపీఎస్‌పీ, సివిల్ విభాగాల్లో అంతర్గతంగా పనిచేసేవారు, సెక్షన్ డ్యూటీలు చేసేవారు, ... మిగతా 6వ పేజీలో


రెడ్డికంచరపాలెంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ పూజలు


మురళీనగర్ వద్ద వేడుకలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు


సీతంపేటలో సీతారాముల కల్యాణ వేడుక

శ్రీరామ జయరామ సీతారామ

- ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు
- వాడవాడలా ఆధ్యాత్మిక శోభ
- సీతారాముల కల్యాణం

సీతంపేట, ఏప్రిల్ 17: సీతంపేట పార్వతీశ్వరాలయం వద్ద పెద్ద ముత్యాల పందిరిని వేసి అందులో సీతారాముల కల్యాణోత్సవాన్ని సింహచలం దేవస్థానం ట్రస్టీ సభ్యుడు, ఆలయం భక్తులు సంపంగి శ్రీనివాసరావు దంపతుల ఆర్థికసాయంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు భాస్కర్‌శర్మ, శివాజీ శర్మ వేద మంత్రాల మధ్య ఈ కల్యాణం కొనసాగింది. సంపంగి శ్రీనివాసరావు దంపతులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు కేకే రాజు, చొక్కాకుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. నక్కవానిపాలెంలోని సీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సీతారాములకు కల్యాణం జరిపారు. ఈపూజల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు, వైసీపీ అభ్యర్థి కేకే రాజు, కార్పొరేటర్ సాడి పద్మరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. చైతన్యనగర్‌లోని వినాయక, సాయిబాబా, ఈశ్వరాలయంలో సీ తారాముల కల్యాణోత్సవాన్ని సప్తాయతన ఆలయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షులు పట్నాల చంద్రరావు, కార్యదర్శి బోర రామిరెడ్డి, కోశాధికారి రెడ్డి పైడ పునాయుడుపాల్గొన్నారు. సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్‌లో నివాసితులంతా కలిసి సీతారాముల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు

అభయాంజనేయ స్వామి సన్నిధిలో విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం: గ్రేటర్ 43వ వార్డు సంగం ఆఫీస్ సమీపంలోని జగన్నాధపురం వద్ద ఉన్న అభయాంజనేయ స్వామిని ఉత్తర నియోజకవర్గం కూటమి అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజగిరి అప్పలరాజు, టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే, విష్ణుకుమార్‌రాజుకుసీతారాముల చిత్ర పటాన్ని బహూకరించారు.దొండపర్తి రామాలయంలో, పోర్టు సీతారామ కల్యాణమండపం పక్కనే ఉన్న రామాలయంలో స్వామి వారి కల్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నాయకులు కొయిలాడ వెంకటేశ్, ఎస్.రఘునాథ్, గురుగోవింద్, ఈతలపాక సుజాత, సన్యాసిరావు, సరిసా ప్రసాద్, మాదేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. టీడీపీ యువ నాయకుడు గారపాటి సతీష్ ఆధ్వర్యంలో ఎనభై అడుగుల రోడ్డులో విష్ణుకుమార్‌రాజు పానకం పంపిణీ చేశారు. జాగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శాంంతినగర్‌లో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు కల్యాణంలో పాల్గొన్నారు. సురేశ్ అగర్వాల్, నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు, ఆలయ కమిటీ అధ్యక్షుడు దూది నరసింగరావు, సురేష్ బాబు, రాంబాబు, కనకరాజు, గోవింద్ పాల్గొన్నారు.

మురళీనగర్; మురళీనగర్ హైస్కూలు సమీపాన శ్రీ గౌరీ రామలింగేశ్వర ఆలయంలో జరిగిన నవమి వేడుకల్లో ఉత్తర నియోజవర్గ కూటమి అభ్యర్థి పెన్మెత్స విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షులు టిఎస్.రెడ్డి, కార్యదర్శి సనపల.వరప్రసాద్, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించారు. 51వవార్డు గాంధీనగర్ హరిహర క్షేత్రంలోని రామాలయంలో జరిగిన వేడుకల్లో వైసీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ.రమణికుమారి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కార్పొరేటరు రెయ్యి.వెంకటరమణ హాజరై పూజలు చేశారు 49వవార్డు బర్మాక్యాంప్ రామాలయంలో జరిగిన నవమి వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు. మాధవధార కేఎస్సార్ గ్రీన్ వ్యాలీ గేటెడ్ కమ్యూనిటీ, యువజన సంఘాల అధ్వర్యంలో సీతారాముల కల్యాణ వేడుకలు జరిగాయి.


అలంకరణలో పాలజైలురోడ్డులో ఉత్సవమూర్తులు

శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో..

మహారాణిపేట: గొల్లలపాలెం పాత జైలురోడ్డు వద్ద శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో 51వ శ్రీ రామ వసంత నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం శ్రీ కోదండ సీతారామంజనేయ ఆల యంలో స్వామి వారి కళ్యాణ వేడుకలు నిర్వహించారు. ఆలయ సంఘం నాయకులు బడితమాని ఈశ్వరరావు, సమంగి కోటేశ్వరరావు, కోస్టు శ్రీను, సంపంగి కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కంచరపాలెం: 55వార్డు పరిధి రెడ్డికంచరపాలెం ఆర్చ్ సమీపంలో టీడీపీ సీనియర్ నాయకులు బి.రాజు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు విశాఖ ఎంపీ టీడీపీ అభ్యర్థి భరత్, ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ ఎస్.రాజశేఖర్, రాజేశ్వరరావు, జోగా మహేష్, వెంకటేశ్వరరావు, నరేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.


నక్కవానిపాలెంలో..

జగదాంబ కూడలి: గ్రేటర్ 30వ వార్డు తాడివీధి రామాలయంలోని సీతారాములకు కుమ్మరవీధి పోలమాంబఅమ్మవారి ఆలయ కమిటీ ప్రత్యేకంగా సారెను పంపారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జ్ఞానాపురం: అల్లిపురం, జ్ఞానాపురం, వెంకటేశ్వరమెట్ట, బంగారమ్మమెట్ట ప్రాంతాల్లో ఘనంగా శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవాల్లో భక్తులు భారీగా పాల్గొన్నారు.బంగారమ్మ మెట్ట ప్రాంతంలో శ్రీరామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. స్థానికులు స్వామివారికి సారే సమర్పించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. స్థానిక కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


చైతన్యనగర్‌లో సీతారాములకు తలంబ్రాలు వేస్తున్న అర్చకులు


పోలమాంబ ఆలయనుంచి తీసువెళ్తున్న సారె


సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్‌లో..

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు


గంటా సమక్షంలో టీడీపీ లో చేరిన పొట్నూరు నేతలు

పద్మనాభం (రూరల్), ఏప్రిల్ 17 : మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. పొట్నూరు గ్రామానికి చెందిన రెల్లి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు సంపంగి పరదేశి తన అనుచరులతో కలిసి బుధవారం టీడీపీలో చేరారు. వారికి భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తన నివాసంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు స్పష్టంగా కనిసిస్తోందని. కూటమి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఐదేళ్ల విధ్వంసకర పాలనకు ప్రజలు చమరగీతం పాడబోతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సంబంగి రఘు, గౌరినాయుడు, శ్రీను, ఎర్రినాయుడుతో పాటు 150 కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె. దామోదరావు, కె. లీలావతి, పార్టీ మండల అధ్యక్షుడు కె. రమణ, ఎం. నందీశ్వరరావు, ఆర్ఎన్ మూర్తి, ఎ. గంగరాజు, కేవీ సత్యనారాయణ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

నేడు ముత్యమాంబ ప్రధాన పండగ

కంచరపాలెం, ఏప్రిల్ 17: కంచరపాలెం మెట్టు వద్ద ఉన్న గవరకంచరపాలెం గ్రామ దేవత శ్రీ ముత్యమాంబ అమ్మవారి ప్రధాన పండగను గురువారం నిర్వహించనున్నారు. వేకువజామున గ్రామ సాంప్రదాయం ప్రకారం గ్రామాభ్యుదయ సంఘం అధ్యక్ష దంపతులతో తొలి పూజ నిర్వహించి అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తారు. కాగా బుధవారం తొలేళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఎన్నికలకు నగారా

... 5వ పేజీ తరువాయి

నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి జనరల్ అయితే రూ.25 వేలు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు అయితే రూ.12,500, అసెంబ్లీకి అయితే జనరల్ అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు అయితే రూ.ఐదు వేలు డిపాజిట్‌గా చెల్లించాలి. ఇదిలావుండగా ఈ పర్యాయం ఆన్‌లైన్‌లో నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే తరువాత వాటి నకళ్లు సంబంధిత ఆర్వో కార్యాలయాలకు అందజేసి ప్రమాణం చేయాల్సి ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 29వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకూ సమయం ఇచ్చారు. నామినేషన్లు దాఖలు చేసినప్పటి అభ్యర్థుల ఖర్చును లెక్కిస్తారు. అసెంబ్లీ అభ్యర్థి రూ.40 లక్షలు, లోక్‌సభ అభ్యర్థి రూ.95 లక్షల వరకూ ఖర్చుకు అవకాశం ఉంది.

నామినేషన్ల స్వీకరణకు విస్తృత ఏర్పాట్లు

... 5వ పేజీ తరువాయి

79 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నప్పటికీ 265 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుచేస్తామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్లు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. కాగా తొలివిడతలో అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈవీఎంల కేటాయింపు కోసం ర్యాండమైజేషన్ పూర్తయిందన్నారు. మే ఒకటి నాటికి బరిలో ఎంతమంది అభ్యర్థులు ఉంటారో అనేది తేలనున్నందున ఈవీఎంలలో బ్యాలెట్ పేపరు ఫీడ్ చేసి సీల్ వేస్తామన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్లు నిర్వహణలో సాంకేతిక లోపాలు సవరించేందుకు భెల్, ఈసీఐఎల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారని జేసీ పేర్కొన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్ల నిర్వహణకు సంబంధించి ఒక యాప్‌ను పీవోలకు పంపిస్తామని చెప్పారు. ఎన్నికల్లో పాల్గొనే ఉద్యోగులకు ఒక విడత శిక్షణ ఇచ్చామని, వచ్చే నెల ఐదో తేదీన రెండో విడత, 8, 9 తేదీల్లో మూడో విడత శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

పోస్టల్ ఓటింగ్‌లో మార్పులు

... 5వ పేజీ తరువాయి

వరకు సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు హక్కు కల్పించడానికి గురువారం నుంచి సర్వే చేయనున్నారు. జిల్లాలో 25 వేల నుంచి 30 వేల మంది వృద్ధులు, 3,200 మంది దివ్యాంగులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్‌ల వారీగా ఈ రెండు కేటగిరీ వివరాలను బూత్ లెవెల్ అధికారులకు అందజేశారు. ప్రతి బీఎల్‌వో తన పరిధిలో వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకుంటారా?, లేదా పోలింగ్ బూత్‌కు వస్తారా? అని అడుగుతారు. ఒకవేళ ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకుంటామంటే వెంటనే వివరాల మేరకు రిజిస్టర్ చేసుకుని ఫారం 12 (డీ) అందజేస్తారు. వచ్చే నెల ఏడో తేదీన జిల్లాలో వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు మొబైల్ పోలింగ్ సెంటర్‌తో వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఇస్తారు. వృద్ధులు/దివ్యాంగులకు బ్యాలెట్ ఇచ్చి, వారు ఓటు వేసిన తరువాత కవర్‌లో పెట్టి బ్యాలెట్ బాక్సులో వేయాలి. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ఏజెంట్లుగా పాల్గొనే అవకాశం ఇస్తారు. ఓటు వినియోగించుకునేందుకు వీలుగా రెండుసార్లు ప్రతి ఒక్కరి ఇంటికి వెళతారు. కాగా ఇంటి వద్దే ఓటు వినియోగించుకునేందుకు అంగీకారం తెలిపి తరువాత ఓటు వేయని వృద్ధులు, దివ్యాంగులు...వచ్చే నెల 13వ తేదీన సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం కోల్పోతారు.

బీసీ స్టడీ సర్కిల్ నిర్వీర్యం!

... 5వ పేజీ తరువాయి

మూడు కేటగిరీల పోస్టులకు, అది కూడా ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న సమయంలో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో కొందరికి శిక్షణ ఇప్పించి చేతులు దులుపుకుంది. ఐదేళ్లలో చివరి ఆరు నెలల్లో మాత్రమే ఈ స్టడీ సర్కిల్ ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించడం గమనార్హం.

నిరుపేద విద్యార్థులకు బాసటగా ఉండాలని..

ప్రతిభ ఉన్నా ఆర్థిక స్థోమత లేక పోటీ పరీక్షలకు పేద వర్గాలకు చెందిన విద్యార్థులు దూరం అవుతున్నారన్న ఉద్దేశంతో గత ప్రభుత్వాలు బీసీ స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటుచేశాయి. వీటి ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులను రాత పరీక్ష ద్వారా ఎంపిక చేసి..వారికి ఉచితంగా శిక్షణ ఇచ్చేవి. ఎంపికైన అభ్యర్థులకు నిష్ణాతులైన వారితో శిక్షణ ఇచ్చేవారు. ఇందుకోసం ఫ్యాకల్టీకి భారీ మొత్తంలో ప్రభుత్వం ఫీజులు చెల్లించేది. అదే సమయంలో విద్యార్థులకు ఆహారం, వసతి వంటి అవసరాలను కొంతైనా తీర్చుకునేందుకు తీసుకుంటున్న శిక్షణను బట్టి కొంత ఆర్థిక సాయం అందించేది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిల్స్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసిందనే ఆరోపణలు నిరుద్యోగుల నుంచి వినిపిస్తున్నాయి.

వీక్లీ ఆఫ్‌లు మూన్నాళ్ల ముచ్చటే!

... 5వ పేజీ తరువాయి

ఎస్ఐ, సీఐలు ఇలా మూడు కేటగిరీలుగా విభజించి ప్రతి ఒక్కరూ వారం లేదా పది రోజులకు ఒకసారి వారాంతపు సెలవు పొందేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. వారాంతపు సెలవు తీసుకునే అవకాశం రావడంతో పోలీస్ శాఖలో ప్రధానంగా కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి సిబ్బంది, వారి కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తంచేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వీక్లీ ఆఫ్ అందుబాటులోకి వచ్చిందంటూ సంబరాలు చేసుకున్నారు. అయితే ఆ ఆనందం వారికి ఎంతోకాలం నిలవలేదు. కొద్దినెలల్లోనే బందోబస్తులు, అత్యవసర విధులు, ప్రముఖల పర్యటనల పేరుతో వీక్లీఆఫ్‌ను క్రమంగా పక్కన పెట్టేశారు. వీక్లీఆఫ్‌లను మూన్నాళ్ల ముచ్చటగా మార్చేశారు. దీనిపై పోలీసులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత తిరిగి అమలు చేస్తారని భావించినా, ప్రభుత్వం ఆ దిశగా కనీసం ఆలోచించిన పాపాన కూడా పోలేదు.

జీపీఎఫ్ కోసం ఎదురుచూపులే

పోలీస్ శాఖలో ఉద్యోగులంతా భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి నెలా జీతంలో కొంత మొత్తాన్ని జీపీఎఫ్‌లో పొదుపు చేసుకుంటారు. ఉద్యోగి దాచుకున్న మొత్తానికి సమాన వాటాను రాష్ట్ర ప్రభుత్వం జీపీఎఫ్‌లో ఉద్యోగి పేరిట జమ చేయాలి. ఈ మొత్తాన్ని ఉద్యోగులు తమ పిల్లల ఉన్నత చదువులు, పెళ్లిళ్లు, ఇంటి నిర్మాణం వంటి అవసరాల కోసం విత్‌డ్రా చేసుకుంటారు. కానీ ప్రస్తుతం జీపీఎఫ్‌లో దాచుకున్న డబ్బును తీసుకునేందుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఫలితం ఉండడం లేదు. నగర పోలీస్ కమిషనరేట్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పోలీసులు గత రెండేళ్లుగా జీపీఎఫ్ కోసం ఎదురుచూస్తున్నారు. తాము దాచుకున్న డబ్బును అవసరమైనప్పుడు ఇవ్వడానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తాము దాచుకున్న డబ్బును ప్రభుత్వం తన అవసరాలకు వాడుకోవడం వల్లే తాము ఇబ్బంది పడాల్సి వస్తోందని వస్తోందని వాపోతున్నారు. జీపీఎఫ్ రాకపోవడంతో అప్పులు వాడుకుని ఆయా కార్యక్రమాలను పూర్తిచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొంతమంది పోలీస్ సిబ్బంది వాపోతున్నారు.

తోట త్రిమూర్తులపై పోరాటం ఆపేది లేదు

» విదసం ఐక్య వేదిక సమన్వయకర్త వెంకటరావు


మాట్లాడుతున్న విదసం రాష్ట్ర సమన్వయకర్త వెంకటరావు

సీతమ్మధార, ఏప్రిల్ 17: తూర్పుగోదావరి జిల్లా వెంకటాయిపాలెంలో దళితుల శిరోముండనం కేసులో నిందితుడు, వైసీపీ నేత తోట త్రిమూర్తులపై న్యాయస్థానంలో తగిన శిక్ష పడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు అన్నారు. తోట త్రిమూర్తులపై ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో దళిత సంఘాల పోరాట కార్యాచరణపై బుధవారం అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముద్దాయి త్రిమూర్తులు ఇతర నిందితులకు ట్రైల్ కోర్టు విధించిన శిక్ష బాధితులకు కాకుండా ముద్దాయికే ఉపశమనం కలిగిందన్నారు. త్రిమూర్తులును కోర్టు దోషిగా నిర్ధారించినందున జగన్మోహన్‌రెడ్డి త్రిమూర్తులకు ఎమ్మెల్యే టికెట్ రద్దు చేసి ఎమ్మెల్సీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దళితులపై జరిగిన దాడులపై జగన్మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్రిమూర్తులను మండపేట నుంచి తొలగించి సీటు వేరే వారికి మార్చకపోతే ఆయనకు వ్యతిరేకంగా రాజకీయ ప్రచారం చేస్తామన్నా రు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు. సోడా దాసి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోలా హరిబాబు, బంటు కృష్ణారావు, బల్ల కుమార్, జాజి ఓంకార్, బోడపాటి శామ్యూల్‌కుమార్, కోరమాటి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే బాడీ బిల్డింగ్ విజేత సునీల్‌కుమార్


టైటిల్ అందిస్తున్న డీఎం మనోజ్‌కుమార్‌సాహు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 17: వాల్తేరు రైల్వే స్పోర్ట్సు మేళాలో భాగంగా బుధవారం జరిగిన ఇం టర్ డివిజనల్ శరీర సౌష్టవ పోటీల్లో ఎలక్ట్రికల్ ఆపరేషన్ శాఖ ఉద్యోగి సునీల్‌కుమార్ చాంపియన్‌గా నిలిచి మిస్టర్ డివిజన్ టైటిల్ సొంతం చేసుకున్నారు. విన్నర్స్‌గా క్యారేజ్ అండ్ వ్యాగన్స్, రన్నరప్‌గా సివిల్ ఇంజనీరింగ్ నిలవగా ఎలక్ట్రికల్ (ఆపరేషన్స్) తృతీ య స్థానాన్ని దక్కించుకుంది. టోర్నీ ముగింపు కార్యక్రమానికి అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ మనోజ్‌కుమార్ సాహు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ స్పోర్ట్సు ఆఫీసర్ అవినాష్, కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, రామాచారి, సాల్మన్‌రాజ్ పాల్గొన్నారు.

విజేతలు: 55-60 కిలోల విభాగంలో పి.అరవింద్, జి.విజయ్‌కుమార్, పి.రమేష్; 60-65 కిలోల కేటగిరిలో వైనరసింహమూర్తి, పి.శంకరరావు, డి.కొండబాబు; 65-70 కిలోల విభాగంలో జి.గోవిందకుమార్, పి.సీతారామరాజు, ఎ.సందీప్; 70-75 కిలోల్లో ఎస్.సునీల్‌కుమార్, జి.అప్పన్న, కె.రామకృష్ణ; 75-80 కిలోల విభాగంలో జేడీ ప్రసాద్, వి.సౌమ్య, పీజీ నాయుడు; 80-85 కిలోల విభాగంలో జె. రాజ్‌కుమార్, బి.శ్రీనివాసరావు, ఎం.బాలకృష్ణ తొలి మూడు స్థానాలలో నిలిచారు.

అరకు పార్లమెంటు పరిధిలో బీజేపీ నుంచి ముగ్గురి సస్పెన్షన్

విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): అరకు పార్లమెంటు పరిధిలో బీజేపీ నుంచి ముగ్గురు నాయకులను సస్పెండ్ చేసినట్టు ఆ పార్టీ పార్లమెంటు ఇన్‌చార్జి పరశురామరాజు బుధవారం తెలిపారు. పార్వతీపురానికి చెందిన నిమ్మక జయరాజు, రంపచోడవరంనకు చెందిన కేవీవీ సత్యనారాయణ రెడ్డి, హేమనాయక్ పార్టీలో క్రమశిక్షణను ఉల్లంఘించి, వ్యతిరేక చర్యలకు పాల్పడినందున చర్యలు చేపట్టామన్నారు. పార్టీలో ఏ స్థాయి నాయకులైనా సిద్ధాంతాలు,నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఇది కీలకమైన ఎన్నికల సమయమైనందునవెన్నుపోటురాజకీయాలను సహించేదిలేదని స్పష్టంచేశారు.

‘ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు దోచేశారు’


మాట్లాడుతున్న జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్

సీతంపేట, ఏప్రిల్ 17: ఉత్తరాంధ్రను పోటీపడి వైసీపీ నేతలు విజయసాయి రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఎంవీవీ సత్యనారాయణ దోచుకున్నారనిజనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. ద్వారకానగర్‌లో గల పౌరగ్రంథాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ సంపదను దోచుకొని వాటాలేసుకోవడంలో వచ్చిన విభేదాల కారణంగా ఇప్పుడు విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణలిద్దరు గొడవలు పడుతున్నారన్నారు. విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రనుంచి రూ.30 వేల కోట్లు దోపిడీ చేసినట్టు సొంత పార్టీ వారే ఆరోపిస్తున్నారు. మంత్రి గుడివాడ అమర్, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, నేతలు కేకే రాజు, జీవీల ద్వారా బొత్స సత్యనారాయణ కూడా అంతే స్థాయిలో దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో విశాఖ భూముల పరిరక్షణ కోసం ప్రతిపక్షనేత హోదాలో ఒక రోజు దీక్ష చేసిన వైఎస్ జగన్ తాను అధికారంలోకి వచ్చిన తరువాత భూములను పరిరక్షించకుండా తమ నేతలతో కబ్జాలు చేయించారని ఆరోపించారు. నెల్లూరులో పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి, చీపురుపల్లి నుంచి పోటీ చేస్తున్న బొత్సలకు విశాఖ ఆస్తులతో ఇక్కడి వాల్తేరు క్లబ్ తో సంబంధం ఏమిటని ప్రశ్నించారు. దసపల్లా భూములు ప్రైవేట్ వి అయితే వాల్తేర్ క్లబ్ ప్రభుత్వ ఆస్తి ఎలా అవుతుందని ప్రశ్నించారు. బొత్స బృం దం కబ్జా వేలకోట్లలోనే ఉందని అని పేర్కొన్నారు. హయగ్రీవ భూములు ప్రభుత్వానికి అప్పజెప్పాలన్నారు. విజయసాయి రెడ్డి, బొత్స, ఎంవీవీ ముగ్గురిని ఓడించి కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు.

కోడికత్తి డ్రామాలతో ఓట్లు వస్తాయనే భ్రమలో వైసీపీ నేతలు

» ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్


మాట్లాడుతున్న కేఏ పాల్

అక్కయ్యపాలెం (విశాఖపట్నం), ఏప్రిల్ 17: కోడికత్తి వంటి డ్రామాలతో ఈ సారి ఎన్నికల్లో కూడా ఓట్లు వస్తాయని వైసీపీ నేతలు భావిస్తున్నారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విమర్శించారు. స్థానిక రైల్వేన్యూకాలనీలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రచార సభల్లో ఇటీవల రాళ్లు పడడం..ఒట్టి డ్రామానేనని ఆయన కొట్టిపారేశారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తాను విశాఖ నుంచి ఎంపీగా, గాజువాక నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్టు పాల్ చెప్పారు. గురువారం నామినేషన్ వేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఏసు పాదం, జీలకర రవికుమార్ పాల్గొన్నారు.

దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, ఏప్రిల్ 17: వేసవి ప్రయాణికుల సౌకర్యార్థం దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు.

ఎర్నాకులం-పాట్నా-ఎర్నాకులం అన్ రిజర్వ్‌డ్

06085 నంబరు గల రైలు ఈనెల 19 నుంచి జూన్ 28 వరకు ప్రతి శుక్రవారం రాత్రి 11.00 గంటలకు ఎర్నాకులంలో బయలుదేరి మర్నాడు రాత్రి 11.05 గంటలకు దువ్వాడ, సోమవారం ఉదయం 3.30 గంటలకు పాట్నా చేరుతుంది. తిరిగి ఈనెల 22 నుంచి జూలై ఒకటి వరకు ప్రతి సోమవారం రాత్రి 11.45కు పాట్నాలో బయలుదేరి బుధవారం తెల్లవారుజాము 1.05 గంటలకుదువ్వాడ, గురువారం ఉదయం 10.30కు ఎర్నాకులం చేరుతుంది.

బెంగళూరు-హౌరా-బెంగళూరు

06585 నంబరు గల రైలు ఈనెల 19 నుంచి మే 24 వరకు ప్రతి శుక్రవారం 00.30 గంటలకు (గురువారం అర్ధరాత్రి 12.30) ఎస్ఎంవీ బెంగళూరులో బయలుదేరి శుక్రవారం రాత్రి 7.25 గంటలకు దువ్వాడ, మర్నాడు ఉదయం 10.00 గంటలకు హౌరా చేరుతుంది. తిరిగి ఈనెల ఈనెల 20 నుంచి మే 25 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 1.05 గంటలకు హౌరాలో బయలుదేరి మర్నాడు తెల్లవారుజాము 3.03 గంటలకు దువ్వాడ, రాత్రి 8.10 గంటలకు ఎస్ఎంవీ బెంగళూరు చేరుతుంది.


కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న జేవీ సత్యనారాయణమూర్తి

గంగవరం పోర్టు కార్మికులకు చట్టపరమైన హక్కులు కల్పించాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి

పెదగంట్యాడ, ఏప్రిల్ 17: అదానీ గంగవరం పోర్టులో పనిచేస్తున్న కార్మికులకు చట్టపరమైన హక్కులు అమలు జరగడం లేదని, వాటిని తక్షణమే కల్పించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం కార్మికులు గంగవరం పోర్టు మెయిన్ గేటు వద్ద నిర్వహించిన ఆందోళన శిబిరానికి ఆయన విచ్చేసి సంఘీభావం తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్మికులు సమాజంలో గౌరవంగా బతికేందుకు చట్టపరంగా తమకు రావాల్సిన వేతనం అడిగితే యాజమాన్యం వేధింపులకు గురి చేయడం దారుణమన్నారు. దేశంలోని ఏ పరిశ్రమలోనూ ఇలాంటి వేధింపులు జరగలేదన్నారు. కరోనా కష్టకాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటే.. అదానీ సంపద మాత్రం మరింత పెరిగిందని, దీనికి కారణం కార్మికుల శ్రమదోపిడీయేనన్నారు. విశాఖ పోర్టులో నూతనంగా చేరిన అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.36 వేల బేసిక్ అమలు చేస్తుంటే గంగవరం పోర్టులో 15 ఏళ్ల సర్వీస్ ఉన్నవారికి కూడా ఆ మాత్రం వేతనాలు లేకపోవడం శోచనీయమన్నారు. గంగవరం పోర్టు కార్మికులకు సీపీఐ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు డి.ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎస్‌జే అచ్యుతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'ఆడారి' నామినేషన్ రేపు

మల్కాపురం, ఏప్రిల్ 17: వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఈ నెల 19వ తేదీ శుక్రవారం నామినేషన్ వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆ రోజు ఉదయం ఎనిమిది గంటలకు గోపాలపట్నంలోని నూకాంబిక ఆలయం వద్దకు చేరుకుని పూజలు చేస్తారు. ఒక్కో వార్డు నుంచి సుమారు వెయ్యి మంది నాయకులు, కార్యకర్తలు అక్కడకు చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అనంతరం నూకాంబిక ఆలయం నుంచి జ్ఞానపురంలోని ఎర్నిమాంబ ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూజలు చేస్తారు. ఆ తర్వాత ఆయన ఈఆర్వో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేస్తారు.

అనారోగ్య బాధితులకు నిత్యావసర సరకులు పంపిణీ


బాధితులకు సరుకులు అందజేస్తున్న ట్రస్టు ప్రతినిధులు

అగనంపూడి, ఏప్రిల్ 17: అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పలు పేద కుటుంబాలకు స్థానిక సర్వహిత చారిబుల్ ట్రస్టు ప్రతినిధులు నిత్యావసర సరకులను అందించింది. ఈ మేరకు బుధవారం ట్రస్టు గౌరవ అధ్యక్షుడు వానపల్లి వెంకటరమణ నిత్యావసరాలను బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదపలో ఉన్నవారిని గుర్తించి వారికి చేయూతనందించడమే తమ ట్రస్టు ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు గుదే సుశీలగజేంద్రరరావు, మస్తాన్‌రెడ్డి, పి.రామ అప్పారావు, జె.గణేశ్, ఎన్.తులసి, ఎల్. రాము, గోవిందరావు, శ్రీదేవి, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** గోకుల్, శ్రీకన్య, మౌర్య (గోపాలపట్నం) హెవెన్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **లవ్ గురు :** శారద, సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక),
- **శ్రీరంగనీతులు :** కిన్నెర, శ్రీ నరసింహ (గోపాలపట్నం),
- **ది ఫ్యామిలీ స్టార్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), శ్రీకన్య-1, హెవెన్, సీతారామయ్య (పరవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి),
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి,
- **భరతనాట్యం :** రమాదేవి, లక్ష్మీకాంత్ (గాజువాక), తాతా (తగరపువలస), సుకన్య (గోపాలపట్నం)
- **ప్రేమలు :** వెంకటేశ్వర, లీలామహల్

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 21, వంకాయలు (తెలుపు) 28, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 28, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 32, బీరకాయలు 46, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 26, క్యాబేజీ 24, క్యారెట్ 28, దొండకాయలు 24, బంగాళదుంపలు 26, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 150, మునక్కాడలు (కిలో) 28, బరబాటి 30, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 30, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 46, ఆగాకర 74, పొటల్స్ 68, కీరదోస 24, క్యాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 30, కంద 60, దేముడుచిక్కుడు 50, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	430
విజయనగరం	434
శ్రీకాకుళం	434

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	110
ఫారం ధర	--	130
విత్ స్కిన్	--	230
స్కిన్‌లెస్	--	240

మరికొన్ని సిటీ వార్తలు | పేజీ Iలో..



71వ వార్డు పరిధి శ్రీనగర్‌లో సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్న అర్చకులు, వీక్షిస్తున్న భక్తులు

జనరంజకం.. జానకి రాముల కల్యాణం

పలు ప్రాంతాల్లో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

రామాలయాలకు పోటెత్తిన భక్తులు

ప్రసాదాలు, పానకం పంపిణీ చేయడంతో పాటు అన్న సమారాధనలు చేపట్టిన ఆలయ కమిటీలు

గాజువాక/ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 17: శ్రీరామనవమి వేడుకలను బుధవారం పలు ప్రాంతాల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. రామాలయాల్లోని సీతారాములను వేకువజామునే ప్రత్యేకంగా అలంకరించగా పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. జానకిరాముల కల్యాణాన్ని కనులారా వీక్షిం చేందుకు ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో రామాల యాలకు తరలివచ్చారు. ఆయా ఆలయాల వద్ద మధ్యాహ్నం అన్న సమారాధనలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రైవర్స్ కాలనీలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి సీతారాముల కల్యాణాన్ని సంప్రదాయ బద్ధంగా అర్చకులు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే కర్నవానిపాలెంలో జరిగిన రాములోరి పెళ్లిలో టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు దంపతులు పాల్గొన్నారు. ఉక్కు సత్యసాయి మందిరంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో వీఎంఎస్ అధ్యక్షురాలు నహూర్‌భట్, ఉక్కు డైరెక్టర్ గణేశ్, సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.


కరాసలో బంగారమ్మ, దుర్గాలమ్మ ఆలయ ఆవరణలో సీతారాముల కల్యాణం


కర్నవానిపాలెంలో పూజల్లో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు, కరణంరెడ్డి, తదితరులు


వెంకటాపురంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్


ప్రశాంతినగర్‌లో సాయినాథుణ్ని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గణబాబు


ఎస్టీబీఎల్ బాలాజీ దివ్యక్షేత్రంలో జానకి రాముల కల్యాణం..


శనివాడలో పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

గోపాలపట్నం: ఇక్కడి రైల్వే స్టేషన్ కూడలిలోని రామాలయానికి వేకువజాము నుంచే భక్తులు బారులుతీరారు. సాయింత్రం ఆలయ ప్రాంగణం వద్ద వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణాన్ని కనులారా తిలకించారు. అలాగే కొత్తపాలెం గౌరీ రామాలయంలో, శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని జరిపారు. స్థానిక గణపతినగర్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోనూ రాములోరి పెళ్లిని నిర్వహించారు. కాగా 92వ వార్డు పరిధి వెంకటాపురం పరిసర ప్రాంతాల్లో జరిగిన సీతారాముల కల్యాణోత్సవాల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు. ప్రశాంతినగర్‌లోని పైడితల్లమ్మ ఆలయ ప్రాంగణంలో జరిగిన రాములోరి పెళ్లిలో పశ్చిమ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి పి.గణబాబు పాల్గొన్నారు. అలాగే సాయిబాబా ఆలయంలో లక్ష్మీనవరత్న పూజలు చేశారు. సాయినాథున్ని కరెన్సీ నోట్లతో అలంకరించగా, గణబాబు దర్శించుకుని పూజలు చేశారు.

ఆటోనగర్: జీవీఎంసీ 71వ వార్డు శ్రీనగర్‌లో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి రాములోని పెళ్లిని తిలకించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు తలశిల బలరామకృష్ణ, జి.బదరీనారాయణ, కుబేరుడు, రామ్మూర్తి, రామకృష్ణ, అమర్‌బాబు, మల్లీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కణితి గవరవీధిలోని సీతారాముల ఆలయంలో గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో అర్చకులు శ్రీనివాసశర్మ జాకకిరాముల కల్యాణాన్ని జరిపారు.

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 88వ వార్డు గ్రీన్‌సిటీలో వైజాగ్ ప్రొఫైల్స్ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కల్యాణంలో సజ్జా పాండురంగ ప్రసాద్ దంపతులు, బండి సురేశ్‌కుమార్, పద్మజ, వీవీ కృష్ణారావు, రాజ్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. 87వ వార్డు కణితి కాళింగులవీధిలోని రామాలయంలో, 86వ వార్డు పాత కూర్మన్నపాలెం రామాలయంలో, వడ్లపూడి రామాలయంలో జానకి రాముల కల్యాణాన్ని జరపగా, కార్పొరేటర్ బొండా జగన్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అలాగే రాజీవ్‌నగర్‌లోని రామాలయ ప్రాంగణంలో రాములోరి వివాహ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

అగనంపూడి: అగనంపూడి, కొండయ్యవలస, అండమాన్ కొండయ్యవలస, పాతఅగనంపూడి, పెదమడక, పినమడక, బీసీ కాలనీ, దానబోయిన పాలెం, గల్లవానిపాలెంలలోని రామాలయాల వద్ద శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని కనులారా వీక్షించేందుకు అయా ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రాములోని పెళ్లిని జరిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఈకే చారి, ఎం.ఉమామహేశ్వరరావు, సాయినాయుడు, సోమశేఖర్, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు. శనివాడ జాబిలి హిల్స్‌లో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించాక ఉత్సవమూర్తులను పల్లకీలో ఉంచి పురవీధుల్లో ఊరేగించారు.

పెందుర్తి: మండలంలోని సరిపల్లి రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని వేదపండితులు శివరామకృష్ణ శాస్త్రోక్తంగా జరిపారు. సర్పంచ్ గొర్లె రామకృష్ణ జగన్నాథంతో పాటు పలువురు దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు. పాత పెందుర్తి రామాలయం వద్ద జరిగిన రాములోరి పెళ్లిలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్, జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, పీలా కృష్ణ అప్పారావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకీలో ఊరేగించారు. చినముషిడివాడ శాంతినగర్‌లో గల రామాలయం వద్ద సీతారాముల పెళ్లిని నిర్వహించగా, శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర పాల్గొని పూజలు చేశారు. ఎమ్మెల్యే అదీప్ రాజ్‌తో పాటు పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే చినముషిడివాడ చాణక్యనగర్‌లో, వెంకటాద్రి శిఖరంపై అభయాంజనేయస్వామి ఆలయ సన్నిధిలో సీతారాముల కల్యాణాన్ని జరిపారు.

మానవాళికి ఆదర్శనీయుడు శ్రీరాముడు: శారదా పీఠాధిపతి


శారదాపీఠంలో పూజలు..

మానవాళికి ఆదర్శనీయుడు శ్రీరామచంద్రుడని, భరతఖండం రామజన్మ భూమి కాబట్టే ప్రపంచ దేశాల్లో ఔన్నత్యం పొందగలిగిందని శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. చినముషిడివాడలోని శారదాపీఠం ప్రాంగణంలో సీతారాముల కల్యాణాన్ని రుత్వికులు శాస్త్రోక్తంగా జరిపారు. సీతారాముల విగ్రహాలకు పీఠాధిపతి పూజలు, అభిషేకాలు చేశారు. పీఠాధిపతి భక్తులకు అనుగ్రహభాషణ చేస్తూ శ్రీరాముని చరిత్ర సమాజానికి మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. ధర్మ మార్గంలో ఎలా పయనించాలో తెలిపేదే శ్రీరామావతారం అని అన్నారు.

పెదగంట్యాడ: ఇక్కడి నెల్లిముక్కు రామాలయంలో జరిగిన సీతారాముల కల్యాణంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, పులి లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు. నడుపూరు రామాలయంలో రాములోరి పెళ్లిలో టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే ప్రియదర్శినీకాలనీ, సంజీవగిరి కాలనీ, సీతానగరం రామాలయాల్లో జానకి రాముల కల్యాణాన్ని నిర్వహించగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వేపగుంట: ఇక్కడి నాయుడుతోట రవినగర్‌లోని కల్యాణ వేంకటేశ్వరాలయంలో శ్రీరాముని ఉత్సవ విగ్రహాలకు అభిషేకం చేశారు. సాయిమాధవనగర్‌లోని షిర్డీసాయి ఆలయంలోనూ శ్రీరామనవమి వేడుకలు జరిపారు. వేపగుంట వీరాంజనేయస్వామి ఆలయంలో, రామాలయంలో, ప్రహ్లాదపురం పల్లినారాయణపురంలోని రామాలయంలో రాములోరి కల్యాణాన్ని జరిపారు.

ఎన్.ఎ.డి.జంక్షన్: కరాస దుర్గాలమ్మ, బంగారమ్మ ఆలయ ఆవరణంలో, వుడాకాలనీలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవాల్లో వైసీపీ 'పశ్చిమ' అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ దంపతులు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. బుచ్చిరాజుపాలెం, కాకానీనగర్ రామాలయాల్లోనూ శ్రీరామనవమి వేడుకలను ఘనంగా జరిపారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలోని మల్కాపురం, రామకృష్ణాపురం, శ్రీహరిపురం, ప్రకాశ్‌నగర్, సింధియా, తదితర ప్రాంతాల్లో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు. ఆయా రామాలయాల వద్ద రాములోని కల్యాణాన్ని నిర్వహించగా, భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెందుర్తి-రూరల్: మండలంలోని పురుషోత్తపురం, శానాతివానిపాలెం, చీమలాపల్లి, పొర్లుపాలెం, లక్ష్మీపురం, పెదగాడి, చింతలఅగ్రహారం గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం సీతారాములను పల్లకీలో ఉంచి ఊరేగించారు.

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో సీతారాముల కల్యాణాన్ని భక్తులను తన్మయులను చేసింది. ఎస్టీబీఎల్ చైర్మన్ గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు దంపతుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా అర్చకులు నిర్వహించారు. తుంగ్లాం విజయరాఘవ స్వామి ఆలయంలో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో రాములోరి పెళ్లి జరిపారు. హరిజన జగ్గయ్యపాలెం, నాతయ్యపాలెం, మింది రామాలయాల్లోనూ సీతారాముల కళ్యాణాన్ని జరిపారు. అక్కిరెడ్డిపాలెంలోని సాయి సహిత సీతారామ మందిరంలో సీతారాముల కల్యాణంలో టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు కర్మాగారం విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి

ఇంటక్ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 17: విశాఖ ఉక్కు కర్మాగారం విషయంలో కేంద్రం, ఉక్కు మంత్రిత్వశాఖ తక్షణమే జోక్యం చేసుకుని తగిన చర్యలు చేపట్టవలసిందిగా ఇంటక్ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ కోరారు. ప్లాంట్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమ్మె ప్రభావం స్టీల్‌ప్లాంట్‌పై పడిందని, దీంతో ప్లాంట్‌లో ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదముందన్నారు. పోర్టు కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులు, యాజమాన్యం ముందుకు రావాలన్నారు. గంగవరం పోర్టు కార్మికుల సమ్మెతో ప్లాంట్‌కు రావాల్సిన ముడిసరకు ఆగిపోయిందని, దీంతో కర్మాగారానికి ఆర్థిక ఇబ్బందులతో పాటు భారీగా నష్టం వాటిల్లుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై ఆధారపడి సుమారు లక్ష కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, అందువల్ల పోర్టు కార్మికులు పెద్ద మనసుతో స్టీల్‌ప్లాంట్‌కు ముడిసరుకు ఇచ్చేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం, ఉక్కు యాజమాన్యం కావాలనే కుట్ర చేస్తుందని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఉక్కు యాజమాన్యానికి ముందుచూపు లేక ఇప్పుడీ పరిస్థితి దాపురించిందన్నారు. అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని మంత్రి రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ప్లాంట్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, జీవీ సుబ్బయ్య, కె.అవతారం, గోపాల్‌రాజు, జి.గురుమూర్తి, గంగవరం గోపి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో మహిళలకు పెద్దపీట

గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు


టీడీపీలో చేరిన మహిళలకు పార్టీ కండువాలు వేసిన పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఏప్రిల్ 17: తెలుగుదేశం పార్టీలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేది ఒక్క టీడీపీయేనని గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. వైసీపీ 66వ వార్డు మహిళా అధ్యక్షురాలు ఎస్కే ఆశ పర్వీన్, కాపు జేఏసీ రాష్ట్ర మహిళా కన్వీనర్ కోరుకొండ పద్మతో పాటు పలువురు మహిళలు టీడీపీలో చేరారు. బుధవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి కండువాలు వేసి పల్లా శ్రీనివాసరావు టీడీపీలోకి ఆహ్వానించారు. అనంతనం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని, వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు. వైసీపీ పాలనంతా దోపిడీమయంగా మారిందని, ప్రశ్నిస్తే అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే ఎన్నికల్లో కూటమి విజయం చారిత్రక అవసరమన్నారు. గాజువాకలో ఇటీవల చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం సభతో వైసీపీలో వణుకు మొదలయ్యిందన్నారు. ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసేందుకు మహిళలు కూడా కృషి చేయాలని పల్లా విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, గోమాడ వాసు, సింగూరు అనంత్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



పెందుర్తిలోని ఈఆర్వో కారాలయం



గాజువాకలోని ఈఆర్వో కారాలయం

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

ఈ నెల 25వ తేదీ వరకు స్వీకరణకు తుది గడువు

అసెంబ్లీ అభ్యర్థుల ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలు దాటకూడదన్న అధికారులు

పెందుర్తి/గాజువాక, ఏప్రిల్ 17: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పెందుర్తి, గాజువాక నియోజవకర్గాలకు సంబంధించి తహసీల్దార్ల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసుల్లో గురువారం నుంచి నామినేషన్లు స్వీకరించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సెలవు రోజులు మినహాయించి ఈ నెల 25వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నామినేషన్ పత్రాలు అందించేటప్పుడు ఈఆర్వో చాంబర్‌లోకి ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు నలుగురినే అనుమతిస్తారు. మీడియాను కూడా లోపలకు అనుమతించరు. ఎన్నికల యంత్రాంగం ఏర్పాటు చేసిన ఫొటో, వీడియోగ్రాఫర్లు తీసిన క్లిప్పింగ్‌లనే మీడియాకు అందిస్తారు. ఈ నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నామినేషన్ల కేంద్రం నుంచి వంద మీటర్ల వరకు నిషిద్ధ ప్రదేశంగా గుర్తిస్తూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రం వంద మీటర్ల ముందు వరకు మూడు వాహనాలకే అనుమతి ఉంటుంది. ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థులు రూ.పది వేలను దరావత్తు కింద చెల్లించాలి. అయితే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.ఐదు వేలు చెల్లించాల్సి ఉంటుంది. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులందరూ ఆఖరి రోజున నిర్ణీత సమయంలో పార్టీలు జారీ చేసిన బీఫామ్‌లను అందజేయాల్సి ఉంటుంది. 26న నామినేషన్ల స్క్రూట్నీ, 29న నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

సర్వం సిద్ధం చేశాం..

-ఈఆర్వో శేషశైలజ, పెందుర్తి



పెందుర్తి నియోజకవర్గంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఇప్పటికే హెల్పింగ్ సెంటర్ ద్వారా నామినేషన్లు ఎలా దాఖలు చేయాలో అవగాహన కల్పించాం. సెలవు రోజులు మినహాయించి మిగతా అన్ని రోజులూ నామినేషన్లు స్వీకరిస్తాం. అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలు దాటకూడదు. అభ్యర్థులంతా తమ ఎన్నికల ఖర్చును కొత్తగా తెరిచిన బ్యాంకు ఖాతా నుంచే చేయాలి.

అన్ని పార్టీలు సహకరించాలి

-బి.లక్ష్మారెడ్డి, గాజువాక ఈఆర్వో



గాజువాక నియోజకవర్గంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలి. గురువారం నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం కానున్నందున ఎన్నిల కమిషన్ నిబంధనలను అభ్యర్థులందరూ పాటించాలి. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటాం. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినట్టు ఫిర్యాదులందితే తక్షణమే చర్యలు చేపడతాం.


గోతులమయంగా దిబ్బపాలెం నిర్వాసిత కాలనీ రోడ్డు


రహదారి మొత్తం రాళ్లు తేలిన దృశ్యం

గోతులమయంగా రహదారులు

రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పట్టించుకోని జీవీఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులు

పెదగంట్యాడ, ఏప్రిల్ 13: జీవీఎంసీ 64వ వార్డు పరిధిలోని దిబ్బపాలెం నిర్వాసిత కాలనీలోని వీధి రోడ్లు అధ్వానంగా మారాయి. ఈ కాలనీలోని రహదారులన్నీ దారుణంగా ఉన్నాయి. కాలనీల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు నిమిత్తం వీధి రోడ్లను తవ్వేశారు. ఆయా పనులు పూర్తయ్యాక వాటిని పైపైన మట్టితో మొక్కుబడిగా పూడ్చి నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో కొద్ది రోజులకే యూజీడీ గోతుల్లోకి మట్టి దిగిపోయి రోడ్లన్నీ గోతులమయంగా మారాయి. తారు రోడ్లతో బాగున్నా రహదారులను యూజీడీ పనుల నిమిత్తం తవ్వేసి పనులు పూర్తయ్యాక సక్రమంగా పూడ్చక పోవడం వల్లే రహదారులన్నీ గుంతల మయంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు ద్విచక్ర వాహనదారులు, పాదచారులు నానాపాట్లు పడుతున్నారు. రాత్రిపూట అయితే ఆయా రోడ్లగుండా రాకపోకలు సాగించేందుకు ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. పెదగంట్యాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రధాన రహదారికి, వికాస్‌నగర్ ప్రభుత్వ ఐటీఐకు మధ్యనున్న కొత్తదిబ్బపాలెం నిర్వాసిత కాలనీలోని అనేక రహదారులు ఘోరంగా రాళ్లు తేలి, గోతులతో దర్శనమిస్తున్నాయి.

రహదారులు ఇంత అధ్వానంగా మారినా జీవీఎంసీ అధికారులు గానీ ప్రజాప్రతినిధులు కానీ తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

1,161వ రోజుకు ఉక్కు పోరాట కమిటీ దీక్షలు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 17: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1,161వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమ్మెను అడ్డం పెట్టుకుని స్టీల్‌ప్లాంట్‌కు రావాల్సిన ముడిఖనిజమైన బొగ్గును ఆపి కర్మాగారాన్ని నష్టాల్లోకి నెట్టి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్ర కుట్ర చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కుయుక్తులను తాము పోరాటాలతో తిప్పికొడతామన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం కారుచౌకగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతుండడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోరాట కమిటీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.


రెడ్డికంచరపాలెంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ పూజలు


మురళీనగర్ వద్ద వేడుకలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు


సీతంపేటలో సీతారాముల కల్యాణ వేడుక

శ్రీరామ జయరామ సీతారామ

- ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు
- వాడవాడలా ఆధ్యాత్మిక శోభ
- సీతారాముల కల్యాణం

సీతంపేట, ఏప్రిల్ 17: సీతంపేట పార్వతీశ్వరాలయం వద్ద పెద్ద ముత్యాల పందిరిని వేసి అందులో సీతారాముల కల్యాణోత్సవాన్ని సింహచలం దేవస్థానం ట్రస్టీ సభ్యుడు, ఆలయం భక్తులు సంపంగి శ్రీనివాస రావు దంపతుల ఆర్థికసాయంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు భాస్కర్‌శర్మ, శివాజీ శర్మ వేద మంత్రాల మధ్య ఈ కల్యాణం కొనసాగింది. సంపంగి శ్రీనివాసరావు దంపతులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు కేకే రాజు, చొక్కాకుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. నక్కవానిపాలెంలోని సీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సీతారాములకు కల్యాణం జరిపారు. ఈపూజల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు, వైసీపీ అభ్యర్థి కేకే రాజు, కార్పొరేటర్ సాడి పద్మరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. చైతన్యనగర్‌లోని వినాయక, సాయిబాబా, ఈశ్వరాలయంలో సీ తారాముల కల్యాణోత్సవాన్ని సప్తాయతన ఆలయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షులు పట్నాల చంద్రరావు, కార్యదర్శి బోర రామిరెడ్డి, కోశాధికారి రెడ్డి పైడపునాయుడుపాల్గొన్నారు. సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్‌లో నివాసితులంతా కలిసి సీతారాముల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు

అభయాంజనేయ స్వామి సన్నిధిలో విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం: గ్రేటర్ 43వ వార్డు సంగం ఆఫీస్ సమీపంలోని జగన్నాథపురం వద్ద ఉన్న అభయాంజనేయ స్వామిని ఉత్తర నియోజకవర్గం కూటమి అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజగిరి అప్పలరాజు, టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే, విష్ణుకుమార్‌రాజుకుసీతారాముల చిత్ర పటాన్ని బహూకరించారు.దొండపర్తి రామాలయంలో, పోర్టు సీతారామ కల్యాణమండపం పక్కనే ఉన్న రామాలయంలో స్వామి వారి కల్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నాయకులు కొయిలాడ వెంకటేశ్, ఎస్.రఘునాథ్, గురుగోవింద్, ఈతలపాక సుజాత, సన్యాసిరావు, సరిసా ప్రసాద్, మాదేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. టీడీపీ యువ నాయకుడు గారపాటి సతీష్ ఆధ్వర్యంలో ఎనభై అడుగుల రోడ్డులో విష్ణుకుమార్‌రాజు పానకం పంపిణీ చేశారు. జాగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శాంతినగర్‌లో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు కల్యాణంలో పాల్గొన్నారు. సురేశ్ అగర్వాల్, నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు, ఆలయ కమిటీ అధ్యక్షుడు దూది నరసింగరావు, సురేష్ బాబు, రాంబాబు, కనకరాజు, గోవింద్ పాల్గొన్నారు.

మురళీనగర్; మురళీనగర్ హైస్కూలు సమీపాన శ్రీ గౌరీ రామలింగేశ్వర ఆలయంలో జరిగిన నవమి వేడుకల్లో ఉత్తర నియోజవర్గ కూటమి అభ్యర్థి పెన్మెత్స విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షులు టిఎన్.రెడ్డి, కార్యదర్శి ననపల.వరప్రసాద్, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించారు. 51వవార్డు గాంధీనగర్ హరిహర క్షేత్రంలోని రామాలయంలో జరిగిన వేడుకల్లో వైసీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ.రమణికుమారి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కార్పొరేటరు రెయ్యి.వెంకటరమణ హాజరై పూజలు చేశారు 49వవార్డు బర్మాక్యాంప్ రామాలయంలో జరిగిన నవమి వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు. మాధవధార కేఏస్సార్ గ్రీన్ వ్యాలీ గేటెడ్ కమ్యూనిటీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ వేడుకలు జరిగాయి.


అలంకరణలో పాలజైలురోడ్డులో ఉత్సవమూర్తులు


నక్కవానిపాలెంలో..

శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో..

మహారాణిపేట: గొల్లలపాలెం పాత జైలురోడ్డు వద్ద శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో 51వ శ్రీ రామ వసంత నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం శ్రీ కోదండ సీతారామంజనేయ ఆల యంలో స్వామి వారి కళ్యాణ వేడుకలు నిర్వహించారు. ఆలయ సంఘం నాయకులు బడితమాని ఈశ్వరరావు, సమంగి కోటేశ్వరరావు, కోస్టు శ్రీను, సంపంగి కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కంచరపాలెం: 55వార్డు పరిధి రెడ్డికంచరపాలెం ఆర్చ్ సమీపంలో టీడీపీ సీనియర్ నాయకులు బి.రాజు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు విశాఖ ఎంపీ టీడీపీ అభ్యర్థి భరత్, ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ ఎస్.రాజశేఖర్, రాజేశ్వరరావు, జోగా మహేష్, వెంకటేశ్వరరావు, నరేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

జగదాంబ కూడలి: గ్రేటర్ 30వ వార్డు తాడివీధి రామాలయంలోని సీతారాములకు కుమ్మరవీధి పోలమాంబఅమ్మవారి ఆలయ కమిటీ ప్రత్యేకంగా సారెను పంపారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జ్ఞానాపురం: అల్లిపురం, జ్ఞానాపురం, వెంకటేశ్వరమెట్ట, బంగారమ్మమెట్ట ప్రాంతాల్లో ఘనంగా శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవాల్లో భక్తులు బారీగా పాల్గొన్నారు.బంగారమ్మ మెట్ట ప్రాంతంలో శ్రీరామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. స్థానికులు స్వామివారికి సారే సమర్పించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. స్థానిక కార్పొరేటర్ బీశెట్టి వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


చైతన్యనగర్‌లో సీతారాములకు తలంబ్రాలు వేస్తున్న అర్చకులు


పోలమాంబ ఆలయనుంచి తీసువెళ్తున్న సారె


సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్‌లో..

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు


గంటా సమక్షంలో టీడీపీ లో చేరిన పాట్నూరు నేతలు

పద్మనాభం (రూరల్), ఏప్రిల్ 17 : మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. పాట్నూరు గ్రామానికి చెందిన రెల్లి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు సంపంగి పరదేశి తన అనుచరులతో కలిసి బుధవారం టీడీపీలో చేరారు. వారికి భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తన నివాసంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు స్పష్టంగా కనిసిస్తోందని. కూటమి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఐదేళ్ల విధ్వంసకర పాలనకు ప్రజలు చమరగీతం పాడబోతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సంబంగి రఘు, గౌరినాయుడు, శ్రీను, ఎర్రినాయుడుతో పాటు 150 కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె. దామోదరావు, కె. లీలావతి, పార్టీ మండల అధ్యక్షుడు కె. రమణ, ఎం. నందీశ్వరరావు, ఆర్‌ఎన్ మూర్తి, ఎ. గంగరాజు, కేవీ సత్యనారాయణ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

నేడు ముత్యమాంబ ప్రధాన పండగ

కంచరపాలెం, ఏప్రిల్ 17: కంచరపాలెం మెట్టు వద్ద ఉన్న గవరకంచరపాలెం గ్రామ దేవత శ్రీ ముత్యమాంబ అమ్మవారి ప్రధాన పండగను గురువారం నిర్వహించనున్నారు. వేకువజామున గ్రామ సాంప్రదాయం ప్రకారం గ్రామాభ్యుదయ సంఘం అధ్యక్ష దంపతులతో తొలి పూజ నిర్వహించి అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తారు. కాగా బుధవారం తొలేళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఎన్నికలకు నగారా

... 5వ పేజీ తరువాయి

నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి జనరల్ అయితే రూ.25 వేలు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు అయితే రూ.12,500, అసెంబ్లీకి అయితే జనరల్ అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు అయితే రూ.ఐదు వేలు డిపాజిట్‌గా చెల్లించాలి. ఇదిలావుండగా ఈ పర్యాయం ఆన్‌లైన్‌లో నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే తరువాత వాటి నకళ్లు సంబంధిత ఆర్వో కార్యాలయాలకు అందజేసి ప్రమాణం చేయాల్సి ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 29వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకూ సమయం ఇచ్చారు. నామినేషన్లు దాఖలు చేసినప్పటి అభ్యర్థుల ఖర్చును లెక్కిస్తారు. అసెంబ్లీ అభ్యర్థి రూ.40 లక్షలు, లోక్‌సభ అభ్యర్థి రూ.95 లక్షల వరకూ ఖర్చుకు అవకాశం ఉంది.

నామినేషన్ల స్వీకరణకు విస్తృత ఏర్పాట్లు

... 5వ పేజీ తరువాయి

79 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నప్పటికీ 265 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుచేస్తామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్లు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. కాగా తొలివిడతలో అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈవీఎంల కేటాయింపు కోసం ర్యాండమైజేషన్ పూర్తయిందన్నారు. మే ఒకటి నాటికి బరిలో ఎంతమంది అభ్యర్థులు ఉంటారో అనేది తేలనున్నందున ఈవీఎంలలో బ్యాలెట్ పేపరు ఫీడ్ చేసి సీల్ వేస్తామన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్లు నిర్వహణలో సాంకేతిక లోపాలు సవరించేందుకు భెల్, ఈసీఐఎల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారని జేసీ పేర్కొన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్ల నిర్వహణకు సంబంధించి ఒక యాప్‌ను పీవోలకు పంపిస్తామని చెప్పారు. ఎన్నికల్లో పాల్గొనే ఉద్యోగులకు ఒక విడత శిక్షణ ఇచ్చామని, వచ్చే నెల ఐదో తేదీన రెండో విడత, 8, 9 తేదీల్లో మూడో విడత శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

పోస్టల్ ఓటింగ్‌లో మార్పులు

... 5వ పేజీ తరువాయి

వరకు సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు హక్కు కల్పించడానికి గురువారం నుంచి సర్వే చేయనున్నారు. జిల్లాలో 25 వేల నుంచి 30 వేల మంది వృద్ధులు, 3,200 మంది దివ్యాంగులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్‌ల వారీగా ఈ రెండు కేటగిరీ వివరాలను బూత్ లెవెల్ అధికారులకు అందజేశారు. ప్రతి బీఎల్‌వో తన పరిధిలో వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకుంటారా?, లేదా పోలింగ్ బూత్‌కు వస్తారా? అని అడుగుతారు. ఒకవేళ ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకుంటామంటే వెంటనే వివరాల మేరకు రిజిస్టర్ చేసుకుని ఫారం 12 (డీ) అందజేస్తారు. వచ్చే నెల ఏడో తేదీన జిల్లాలో వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు మొబైల్ పోలింగ్ సెంటర్‌తో వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఇస్తారు. వృద్ధులు/దివ్యాంగులకు బ్యాలెట్ ఇచ్చి, వారు ఓటు వేసిన తరువాత కవర్‌లో పెట్టి బ్యాలెట్ బాక్సులో వేయాలి. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ఏజెంట్లుగా పాల్గొనే అవకాశం ఇస్తారు. ఓటు వినియోగించుకునేందుకు వీలుగా రెండుసార్లు ప్రతి ఒక్కరి ఇంటికి వెళతారు. కాగా ఇంటి వద్దే ఓటు వినియోగించుకునేందుకు అంగీకారం తెలిపి తరువాత ఓటు వేయని వృద్ధులు, దివ్యాంగులు...వచ్చే నెల 13వ తేదీన సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం కోల్పోతారు.

బీసీ స్టడీ సర్కిల్ నిర్వీర్యం!

... 5వ పేజీ తరువాయి

మూడు కేటగిరీల పోస్టులకు, అది కూడా ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న సమయంలో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో కొందరికి శిక్షణ ఇప్పించి చేతులు దులుపుకుంది. ఐదేళ్లలో చివరి ఆరు నెలల్లో మాత్రమే ఈ స్టడీ సర్కిల్ ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించడం గమనార్హం.

నిరుపేద విద్యార్థులకు బాసటగా ఉండాలని..

ప్రతిభ ఉన్నా ఆర్థిక స్థోమత లేక పోటీ పరీక్షలకు పేద వర్గాలకు చెందిన విద్యార్థులు దూరం అవుతున్నారన్న ఉద్దేశంతో గత ప్రభుత్వాలు బీసీ స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటుచేశాయి. వీటి ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులను రాత పరీక్ష ద్వారా ఎంపిక చేసి..వారికి ఉచితంగా శిక్షణ ఇచ్చేవి. ఎంపికైన అభ్యర్థులకు నిష్ణాతులైన వారితో శిక్షణ ఇచ్చేవారు. ఇందుకోసం ఫ్యాకల్టీకి భారీ మొత్తంలో ప్రభుత్వం ఫీజులు చెల్లించేది. అదే సమయంలో విద్యార్థులకు ఆహారం, వసతి వంటి అవసరాలను కొంతైనా తీర్చుకునేందుకు తీసుకుంటున్న శిక్షణను బట్టి కొంత ఆర్థిక సాయం అందించేది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిల్స్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసిందనే ఆరోపణలు నిరుద్యోగుల నుంచి వినిపిస్తున్నాయి.

వీక్లీ ఆఫ్‌లు మూన్నాళ్ల ముచ్చటే!

... 5వ పేజీ తరువాయి

ఎస్ఐ, సీఐలు ఇలా మూడు కేటగిరీలుగా విభజించి ప్రతి ఒక్కరూ వారం లేదా పది రోజులకు ఒకసారి వారాంతపు సెలవు పొందేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. వారాంతపు సెలవు తీసుకునే అవకాశం రావడంతో పోలీస్ శాఖలో ప్రధానంగా కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి సిబ్బంది, వారి కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తంచేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వీక్లీ ఆఫ్ అందుబాటులోకి వచ్చిందంటూ సంబరాలు చేసుకున్నారు. అయితే ఆ ఆనందం వారికి ఎంతోకాలం నిలవలేదు. కొద్దినెలల్లోనే బందోబస్తులు, అత్యవసర విధులు, ప్రముఖుల పర్యటనల పేరుతో వీక్లీఆఫ్‌ను క్రమంగా పక్కన పెట్టేశారు. వీక్లీఆఫ్‌లను మూన్నాళ్ల ముచ్చటగా మార్చేశారు. దీనిపై పోలీసులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత తిరిగి అమలు చేస్తారని భావించినా, ప్రభుత్వం ఆ దిశగా కనీసం ఆలోచించిన పాపాన కూడా పోలేదు.

జీపీఎఫ్ కోసం ఎదురుచూపులే

పోలీస్ శాఖలో ఉద్యోగులంతా భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి నెలా జీతంలో కొంత మొత్తాన్ని జీపీఎఫ్‌లో పొదుపు చేసుకుంటారు. ఉద్యోగి దాచుకున్న మొత్తానికి సమాన వాటాను రాష్ట్ర ప్రభుత్వం జీపీఎఫ్‌లో ఉద్యోగి పేరిట జమ చేయాలి. ఈ మొత్తాన్ని ఉద్యోగులు తమ పిల్లల ఉన్నత చదువులు, పెళ్లిళ్లు, ఇంటి నిర్మాణం వంటి అవసరాల కోసం విత్‌డ్రా చేసుకుంటారు. కానీ ప్రస్తుతం జీపీఎఫ్‌లో దాచుకున్న డబ్బును తీసుకునేందుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఫలితం ఉండడం లేదు. నగర పోలీస్ కమిషనరేట్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పోలీసులు గత రెండేళ్లుగా జీపీఎఫ్ కోసం ఎదురుచూస్తున్నారు. తాము దాచుకున్న డబ్బును అవసరమైనప్పుడు ఇవ్వడానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తాము దాచుకున్న డబ్బును ప్రభుత్వం తన అవసరాలకు వాడుకోవడం వల్లే తాము ఇబ్బంది పడాల్సి వస్తోందని వస్తోందని వాపోతున్నారు. జీపీఎఫ్ రాకపోవడంతో అప్పులు వాడుకుని ఆయా కార్యక్రమాలను పూర్తిచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొంతమంది పోలీస్ సిబ్బంది వాపోతున్నారు.

తోట త్రిమూర్తులపై పోరాటం ఆపేది లేదు

- విదసం ఐక్య వేదిక సమన్వయకర్త వెంకటరావు



మాట్లాడుతున్న విదసం రాష్ట్ర సమన్వయకర్త వెంకటరావు

సీతమ్మధార, ఏప్రిల్ 17: తూర్పుగోదావరి జిల్లా వెంకటాయిపాలెంలో దళితుల శిరోముండనం కేసులో నిందితుడు, వైసీపీ నేత తోట త్రిమూర్తులపై న్యాయస్థానంలో తగిన శిక్ష పడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు అన్నారు. తోట త్రిమూర్తులపై ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో దళిత సంఘాల పోరాట కార్యాచరణపై బుధవారం అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముద్దాయి త్రిమూర్తులు ఇతర నిందితులకు ట్రైల్ కోర్టు విధించిన శిక్ష బాధితులకు కాకుండా ముద్దాయికే ఉపశమనం కలిగిందన్నారు. త్రిమూర్తులును కోర్టు దోషిగా నిర్ధారించినందున జగన్మోహన్‌రెడ్డి త్రిమూర్తులకు ఎమ్మెల్యే టికెట్ రద్దు చేసి ఎమ్మెల్సీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దళితులపై జరిగిన దాడులపై జగన్మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్రిమూర్తులను మండపేట నుంచి తొలగించి సీటు వేరే వారికి మార్చకపోతే ఆయనకు వ్యతిరేకంగా రాజకీయ ప్రచారం చేస్తామన్నా రు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు. సోడా దాసి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోలా హరిబాబు, బంటు కృష్ణారావు, బల్ల కుమార్, జాజి ఓంకార్, బోడపాటి శామ్యూల్‌కుమార్, కోరమాటి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే బాడీ బిల్డింగ్ విజేత సునీల్‌కుమార్


టైటిల్ అందిస్తున్న డీఎం మనోజ్‌కుమార్‌సాహు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 17: వాల్తేరు రైల్వే స్పోర్ట్సు మేళాలో భాగంగా బుధవారం జరిగిన ఇం టర్ డివిజనల్ శరీర సౌష్టవ పోటీల్లో ఎలక్ట్రికల్ ఆపరేషన్ శాఖ ఉద్యోగి సునీల్‌కుమార్ చాంపియన్‌గా నిలిచి మిస్టర్ డివిజన్ టైటిల్ సొంతం చేసుకున్నారు. విన్నర్స్‌గా క్యారేజ్ అండ్ వ్యాగన్స్, రన్నరప్‌గా సివిల్ ఇంజనీరింగ్ నిలవగా ఎలక్ట్రికల్ (ఆపరేషన్స్) తృతీ య స్థానాన్ని దక్కించుకుంది. టోర్నీ ముగింపు కార్యక్రమానికి అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ మనోజ్‌కుమార్ సాహు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ స్పోర్ట్సు ఆఫీసర్ అవినాష్, కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, రామాచారి, సాల్మన్‌రాజ్ పాల్గొన్నారు.

విజేతలు: 55-60 కిలోల విభాగంలో పి.అరవింద్, జి.విజయ్‌కుమార్, పి.రమేష్; 60-65 కిలోల కేటగిరిలో వై.నరసింహమూర్తి, పి.శంకరరావు, డి.కొండబాబు; 65-70 కిలోల విభాగంలో జి.గోవిందకుమార్, పి.సీతారామరాజు, ఎ.సందీప్; 70-75 కిలోల్లో ఎస్.సునీల్‌కుమార్, జి.అప్పన్న, కె.రామకృష్ణ; 75-80 కిలోల విభాగంలో జేడీ ప్రసాద్, వి.సౌమ్య, పీజీ నాయుడు; 80-85 కిలోల విభాగంలో జె. రాజ్‌కుమార్, బి.శ్రీనివాసరావు, ఎం.బాలకృష్ణ తొలి మూడు స్థానాలలో నిలిచారు.

అరకు పార్లమెంటు పరిధిలో బీజేపీ నుంచి ముగ్గురి సస్పెన్షన్

విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): అరకు పార్లమెంటు పరిధిలో బీజేపీ నుంచి ముగ్గురు నాయకులను సస్పెండ్ చేసినట్టు ఆ పార్టీ పార్లమెంటు ఇన్‌చార్జి పరశురామరాజు బుధవారం తెలిపారు. పార్వతీపురానికి చెందిన నిమ్మక జయరాజు, రంపచోడవరంనకు చెందిన కేవీవీ సత్యనారాయణ రెడ్డి, హేమనాయక్ పార్టీలో క్రమశిక్షణను ఉల్లంఘించి, వ్యతిరేక చర్యలకు పాల్పడినందున చర్యలు చేపట్టామన్నారు. పార్టీలో ఏ స్థాయి నాయకులైనా సిద్ధాంతాలు,నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఇది కీలకమైన ఎన్నికల సమయమైనందునవెన్నుపోటురాజకీయాలను సహించేదిలేదని స్పష్టంచేశారు.


'ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు దోచేశారు'


మాట్లాడుతున్న జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్

సీతంపేట, ఏప్రిల్ 17: ఉత్తరాంధ్రను పోటీపడి వైసీపీ నేతలు విజయసాయి రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఎంవీవీ సత్యనారాయణ దోచుకున్నారనిజనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. ద్వారకానగర్‌లో గల పౌరగ్రంథాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ సంపదను దోచుకొని వాటాలేసుకోవడంలో వచ్చిన విభేదాల కారణంగా ఇప్పుడు విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణలిద్దరు గొడవలు పడుతున్నారన్నారు. విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రనుంచి రూ.30 వేల కోట్లు దోపిడీ చేసినట్టు సొంత పార్టీ వారే ఆరోపిస్తున్నారు. మంత్రి గుడివాడ అమర్, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, నేతలు కేకే రాజు, జీవీల ద్వారా బొత్స సత్యనారాయణ కూడా అంతే స్థాయిలో దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో విశాఖ భూముల పరిరక్షణ కోసం ప్రతిపక్షనేత హోదాలో ఒక రోజు దీక్ష చేసిన వైఎస్ జగన్ తాను అధికారంలోకి వచ్చిన తరువాత భూములను పరిరక్షించకుండా తమ నేతలతో కబ్జాలు చేయించారని ఆరోపించారు. నెల్లూరులో పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి, చీపురుపల్లి నుంచి పోటీ చేస్తున్న బొత్సలకు విశాఖ ఆస్తులతో ఇక్కడి వాల్తేరు క్లబ్ తో సంబంధం ఏమిటని ప్రశ్నించారు. దసపల్లా భూములు ప్రైవేట్ వి అయితే వాల్తేర్ క్లబ్ ప్రభుత్వ ఆస్తి ఎలా అవుతుందని ప్రశ్నించారు. బొత్స బ్యాం దం కబ్జా వేలకోట్లలోనే ఉందని అని పేర్కొన్నారు. హయగ్రీవ భూములు ప్రభుత్వానికి అప్పజెప్పాలన్నారు. విజయసాయి రెడ్డి, బొత్స, ఎంవీవీ ముగ్గురిని ఓడించి కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు.

కోడికత్తి డ్రామాలతో ఓట్లు వస్తాయనే భ్రమలో వైసీపీ నేతలు

- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్


మాట్లాడుతున్న కేఏ పాల్

అక్కయ్యపాలెం (విశాఖపట్నం), ఏప్రిల్ 17: కోడి కత్తి వంటి డ్రామాలతో ఈ సారి ఎన్నికల్లో కూడా ఓట్లు వస్తాయని వైసీపీ నేతలు భావిస్తున్నారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విమర్శించారు. స్థానిక రైల్వేన్యూకాలనీలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రచార సభల్లో ఇటీవల రాళ్లు పడడం..ఒట్టి డ్రామానేనని ఆయన కొట్టిపారేశారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తాను విశాఖ నుంచి ఎంపీగా, గాజువాక నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్టు పాల్ చెప్పారు. గురువారం నామినేషన్ వేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఏసు పాదం, జీలకర రవికుమార్ పాల్గొన్నారు.

దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, ఏప్రిల్ 17: వేసవి ప్రయాణికుల సౌకర్యార్థం దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు.

ఎర్నాకులం-పాట్నా-ఎర్నాకులం అన్ రిజర్వ్‌డ్

06085 నంబరు గల రైలు ఈనెల 19 నుంచి జూన్ 28 వరకు ప్రతి శుక్రవారం రాత్రి 11.00 గంటలకు ఎర్నాకులంలో బయలుదేరి మర్నాడు రాత్రి 11.05 గంటలకు దువ్వాడ, సోమవారం ఉదయం 3.30 గంటలకు పాట్నా చేరుతుంది. తిరిగి ఈనెల 22 నుంచి జూలై ఒకటి వరకు ప్రతి సోమవారం రాత్రి 11.45కు పాట్నాలో బయలుదేరి బుధవారం తెల్లవారుజాము 1.05 గంటలకుదువ్వాడ, గురువారం ఉదయం 10.30కు ఎర్నాకులం చేరుతుంది.

బెంగళూరు-హౌరా-బెంగళూరు

06585 నంబరు గల రైలు ఈనెల 19 నుంచి మే 24 వరకు ప్రతి శుక్రవారం 00.30 గంటలకు (గురువారం అర్ధరాత్రి 12.30) ఎస్ఎంవీ బెంగళూరులో బయలుదేరి శుక్రవారం రాత్రి 7.25 గంటలకు దువ్వాడ, మర్నాడు ఉదయం 10.00 గంటలకు హౌరా చేరుతుంది. తిరిగి ఈనెల ఈనెల 20 నుంచి మే 25 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 1.05 గంటలకు హౌరాలో బయలుదేరి మర్నాడు తెల్లవారుజాము 3.03 గంటలకు దువ్వాడ, రాత్రి 8.10 గంటలకు ఎస్ఎంవీ బెంగళూరు చేరుతుంది.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

నేడు, రేపు జోన్ 3లో తాగునీటి సరఫరాకు అంతరాయం

వెంకోజీపాలెం, ఏప్రిల్ 17 : జీవీఎంసీ జోన్ 3 పరిధిలో కుళాయిలకు తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైన్ మరమ్మతుకు గురవ్వడంతో గురు, శుక్రవారం నీటి సరఫరా నిలిపివేయనున్నట్టు కమిషనర్ సాయికాంత్ వర్మ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీనగర్ కూరగాయల మార్కెట్ వద్ద టీఎస్సార్ నుంచి బ్లాక్- 6, 7 రిజర్వాయర్లకు తాగునీరు సరఫరా చేసే 600 ఎంఎం డయా. జీఆర్‌పీ పంపింగ్ ప్రధాన పైపులైన్ మరమ్మతుకు గురైందని చెప్పారు. సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపడుతున్నారని తెలిపారు.గురువారం 16వ వార్డులోని కేఆర్ఎం కాలనీ, శివాలయం, 17వ వార్డులోని ఆదర్శనగర్, ఎంవీపీ కాలనీ సెక్టార్ -5, 19వ వార్డులోని పెదజాలరిపేట, ఎల్‌బీ కాలనీ, ఎంవీపీ కాలనీ సెక్టార్ -12, 20వ వార్డులోని చిన వాల్తేరు, ఈస్ట్ పాయింట్ కాలనీ, పెదవాల్తేరు ప్రాంతాలకు కుళాయిల ద్వారా నీరు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. అలాగే శుక్రవారం 22వ వార్డు న్యూరేసపువానిపాలెం, పిఠాపురం కాలనీ, పిఠాపురం ఉడా క్వార్టర్స్, పీతలవానిపాలెం, శివాజీపాలెం, 23వ వార్డు మద్దిలపాలెం, ఆటో మొబైల్ రోడ్డు, కృష్ణా కళాశాల రోడ్డు, మద్దిలపాలెం ఆర్టీసీ డిపో రోడ్డు, గాయత్రి స్కూల్ రోడ్డు, పెద్ద నుయ్యి ప్రాంతం, 24వ వార్డు చైతన్య నగర్ ప్రాంతాలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఆయా వార్డుల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఎండాడ, ఏప్రిల్ 17 : ఎండాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహణ పనుల దృష్ట్యా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4 వరకు సరఫరా ఉండదని ఏఈ రాజేష్ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వరహగిరినగర్, బీసీ కాలనీ, శ్రీనివాసనగర్, ఎండాడ ఎస్సీ, ఎస్టీ కాలనీ, దుర్గానగర్, శాందీపిణీనగర్, రాజీవ్ నగర్, ముబారక్ కాలనీ, శాంతినగర్, రామాలయం ఏరియా, గణేష్ నగర్ ప్రాంతాలకు సరఫరా ఉండ దని, వినియోగదారులు గమనించాలని సూచించారు.

దాకమర్రి పరిధిలో..

భీమునిపట్నం (రూరల్) : దాకమర్రి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బొడమిట్టపాలెం ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు సరఫరా ఉండదని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. అల్లుపేట, దాసరిపేట, ముద్దాడపేట, రామునాయుడుపేట, బొడమిట్టపాలెం, రెల్లిపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ, ఏప్రిల్ 17 : మధురవాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ మిథిలాపురి వుడా కాలనీ, 11 కేవీ హిల్-1 ఫీడర్ల నిర్వహణ పనులు దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 డీఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. పోర్టు కాలనీ, ఎన్‌జీఓ కాలనీ, సుద్దగెడ్డ ఏరియా, వాంబేకాలనీ, శ్రీనివాస్‌నగర్, అయోధ్యనగర్, ఆర్టీసీ కాలనీ, మానం ఆంజనేయనగర్ ప్రాంతాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని చెప్పారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి : ఆర్‌డీఓ

భీమునిపట్నం, ఏప్రిల్ 17 : భీమిలి నియోజకవర్గంలో గురువారం నుంచి ఈనెల 25వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.ప్రతీరోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకూ నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. 26న స్క్రూటినీ, 29న నామినేషన్ల ఉపసంహరణ, మే 13న పోలింగ్ జరుగుతుందన్నారు.జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుందని చెప్పారు.

20న ఆయుర్వేద వైద్య శిబిరం

మద్దిలపాలెం, ఏప్రిల్ 16 : విశాలాక్షినగర్‌లోని బీవీకే కళాశాలలో ఈనెల 20, 21వ తేదీల్లో సిద్ధ, మర్మ ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడు దాట్ల సుబ్రహ్మణ్యవర్మ తెలిపారు. బుధవారం ఆయన శివాజీపాలెంలోని ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మోకాళ్లు, భుజాలు, మెడ, కీళ్ల నొప్పులు సమస్యలకు వైద్యులు జైశ్రీరామ్ సిద్ధ మందులు అందజేస్తారని చెప్పారు.

సినిమా గైడ్

- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** గోకుల్, శ్రీకన్య, మౌర్య (గోపాలపట్నం) హెవెన్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **లవ్ గురు :** శారద, సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక),
- **శ్రీరంగనీతులు :** కిన్నెర, శ్రీ నరసింహ (గోపాలపట్నం),
- **ది ఫ్యామిలీ స్టార్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), శ్రీకన్య-1, హెవెన్, సీతారామయ్య (పరవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి),
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి,
- **భరతనాట్యం :** రమాదేవి, లక్ష్మీకాంత్ (గాజువాక), తాతా (తగరపువలస), సుకన్య (గోపాలపట్నం)
- **ప్రేమలు :** వెంకటేశ్వర, లీలామహల్

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 21, వంకాయలు (తెలుపు) 28, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 28, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 32, బీరకాయలు 46, ఆనపకాయలు 18, కాలీఫ్లవర్ 26, క్యాబేజ్ 24, క్యారెట్ 28, దొండకాయలు 24, బంగాళా దుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 28, అల్లం (పాతది) 150, బరబటి 30, ముల్లంగి 26,నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 30, దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23,బీన్స్ (పెన్సిల్) 46, ఆగాకర 74, పొటల్స్ 68, కీరదోస 24, కాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 30, కంద 60, దేముడు చిక్కుడు 50, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	430
విజయనగరం	434
శ్రీకాకుళం	434

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 110
ఫారం ధర	-- 130
విత్ స్కిన్	-- 230
స్కిన్‌లెస్	-- 240

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..


ఐదో వార్డు గణేష్‌నగర్‌లోని రామాలయంలో జరిగిన వేడుకల్లో టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు ఆశీర్వచనాలు ఇస్తున్న పండితుడు


సాగర్‌నగర్‌లో జరిగిన వేడుకలో పాల్గొన్న భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు


వివేకానందనగర్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కమనీయం..సీతారాముల కల్యాణం

- వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు
- రామ నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు
- తెల్లవారుజాము నుంచే భక్తుల తాకిడి
- పలుచోట్ల అన్నసమారాధనలు

భీమునిపట్నం, ఏప్రిల్ 17 : తూర్పు, భీమిలి నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోనూ శ్రీరామ నవమి వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తుల తాకిడి మొదలైంది.వందలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయాల్లో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. భీమిలి పట్టణంలోని సుభాష్ రోడ్డులో వున్న ఆంజనేయస్వామి ఆలయంలోను, శ్రీ వీరమట్టి శ్రీరామ మందిరం, షిరిడి సాయి మందిరం, బోయవీధి, లంకాడవారి వీధి, మంగళవీధి, నూకాలమ్మ గుడివీధి రామాలయం, చిన ఉప్పాడ రామ మందిరంలోను నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం తొమ్మిదిన్నర నుంచి సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. మధ్యాహ్నం పలుచోట్ల అన్నసమారాధనలు జరిగాయి. సాయంత్రం షిరిడీ సాయి మందిరం, బోయవీధి రామాలయంలో వేర్వేరుగా సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. అలాగే బీచ్ రోడ్డులో వున్న వారిజ ఆశ్రమం శ్రీలక్ష్మీ హయగ్రీవ మందిరంలోనూ వేడుకలు జరిపారు.

వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

ఎండాడ/కొమ్మాది : జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలో ఉన్న కోదండ రామాలయంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామస్థులు ఆయనకు జ్ఞాపిక అందజేశారు. తొలుత వేద మంత్రాలతో గ్రామస్థులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు టీడీపీ అధ్యక్షుడు చెట్టిపల్లి గోపి, చినగోపి, చెట్టిపల్లి సన్యాసిరావు, సంగు బుజ్జి, జనసేన వార్డు అధ్యక్షుడు శాఖరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగనే మళ్లీ ముఖ్యమంత్రి : అవంతి

రాష్ట్ర ప్రజలు జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని వైసీపీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఎండాడ కోదండ రామాలయం, వివేకానందనగర్‌లో ఉన్న అంజనేయస్వామి ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ నొడగల అప్పారావు, పోలిరెడ్డి, వాసు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాదిలో జరిగిన వేడుకల్లో గంటా, శ్రీభరత్

కొమ్మాది : జీవీఎంసీ ఐదో వార్డు గణేష్‌నగర్‌లోని రామాలయంలో జరిగిన వేడుకలకు టీడీపీ భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి మంగళవాయిద్యాలతో బాణసంచాతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి హేమలత, లక్ష్మణరావు, అప్పలరాజు, రఘు, నాగోతి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆనందపురంలో...

ఆనందపురం : మండలంలోని 26 పంచాయతీల్లోనూ శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆనందపురం రామాలయంలో ఆలయ నిర్మాణ ధర్మకర్త వేచూరి లక్ష్మీనారాయణ దంపతులు ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించి,


పాత వెంకోజీపాలెంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న దంపతులు

అనంతరం సీతారాముల కల్యాణం జరిపారు.అలాగే గుడిలోవ విజ్ఞాన విహార ఆశ్రమ పాఠశాల ఆధ్వర్యం లోనూ శ్రీరామ నవమి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. పెద్దిపాలెం, వెల్లంకి, వేములవలస, చందక, రామవరం, గండిగుండం, మామిడిలోవ, శొంఠ్యాం, తర్లువాడ పంచాయతీల్లో సీతారాముల కల్యాణం జరిపించి, అన్నప్రసాద వితరణ చేపట్టారు. రామవరం, కోవానిపాలెం, గిడిజాల పంచాయతీల్లో జరిగిన కార్యక్రమాల్లో భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ పాల్గొని, స్వామివారికి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఘట్టమనేని ఎస్టేట్ యజమాని సుభాస్ చంద్రబోస్, సర్పంచులు కోరాడ రాము, యర్ర రాజు, శ్రీకాంత్, కోరాడ వైకుంఠరావు, గంట్రెడ్డి రమేష్, షిణగం రామకృష్ణ, షిణగం వెంకటరావు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వెంకోజీపాలెంలో...

వెంకోజీపాలెం : జీవీఎంసీ 15వ వార్డు పాతవెంకోజీపాలెంలోని శ్రీ హనుమత్ సీతారామ లక్ష్మణుల ఆలయ సముదాయంలో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. శ్రీ సీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో ముందుగా ఆలయ ప్రధానార్చకులు రంపా రామ్మోహన్ శర్మ, రంపా మురళి శర్మ సీతారాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. అనంతరం భద్రాది రాముడి కల్యాణ మహోత్సవం ముహూర్తానికి ఉదయం 11.03 నుంచి రెండు గంటల పాటు సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంవీవీ సత్యనారాయణ,వెలగపూడి రామకృష్ణబాబు, ఆర్య కనస్ట్రక్షన్స్ డీఎస్.ఎన్. రాజు దంపతులు, 15 వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య దంపతులు, ఏయూ మాజీ వీసీ రాజు దంపతులు, శ్రీ సీతారామ సేవా సంఘం అధ్యక్షురాలు ఆడారి పరదేవి దంపతులు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో మహా అన్నదానం ఏర్పాటు చేశారు. సుమారు 3000 మందికి పైగా భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం హనుమత్ సీతారామ లక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు.

అనంతరం పరస మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, సంఘం ఉపాధ్యక్షుడు కర్రి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి యల్లపు నాగరాజు, కార్యదర్శి ఆడారి శివప్రకాష్, కోశాధికారి పొలమర శెట్టి త్రినాథ్, సహాయ కార్యదర్శులు కర్రి రఘు, రాజగిరి సురేష్, మళ్ల కనకరాజు, మళ్ల శ్రీను పాల్గొన్నారు. అలాగే కొత్త వెంకోజీపాలెంలో జాతీయ రహదారికి పక్కనున్న సీతారాముల ఆలయంలోనూ గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఇసుకతోటలో వేంచేసి ఉన్న రామాలయంలోనూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు బంతి భోజనాలు ఏర్పాటు చేశారు.


సింహగిరిలో కల్యాణ వేదికపై స్వామివారు

ఎంవీపీ కాలనీలో...

ఎంవీపీ కాలనీ/ఆరిలోవ : ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరులోని వేంకటేశ్వరస్వామి ఆలయం, ఆదర్శ నగర్‌లోని మూడు ఆలయాల ఆవరణలో, ఐదో సెక్టరులోని నివాసీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఐదో సెక్టరులోని నివాసీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దంపతులు పాల్గొన్నారు. కల్యాణం అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆరిలోవ పరిధిలోని పలు ఆలయాల్లోనూ శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆరిలోవ ఐదు, నాలుగు సెక్టర్లలోని సీతారామాలయంలో నిర్వహించిన వేడుకల్లో భక్తులు భారీగా పాల్గొన్నారు. ఎస్ఐజీ నగర్ రామాలయం, హనుమంతువాక భక్త తుకారాం రామాలయం, విశాలాక్షినగర్, రెవెన్యూ కాలనీ ఆలయాల్లోనూ పూజలకు భక్తులు భారీగా తరలివచ్చారు. చినగదిలి రామాలయం వద్ద, నార్త్ షిర్డీ ఆలయం ఆవరణలోనూ సీతారాముల కల్యాణం నిర్వహించారు. పలు ఆలయాల్లో జరిగిన పూజలకు ఎంపీ సత్యనారాయణ, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు.

రాముడి పాలన ఆదర్శం : శ్రీభరత్

సిరిపురం : రాముడి పాలన నేటి సమాజంలో అందరూ ఆదర్శంగా తీసుకోవాలని టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. శ్రీరామ నవమి పురస్కరించుకుని కుటుంబ సమేతంగా ఆయన నగరంలోని పలు రామాలయాలను దర్శించుకున్నారు. భార్య తేజస్విని, కుమారుడు ఆర్యవీర్‌తో కలిసి సంప్రదాయ దుస్తుల్లో సీతారాముని కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. పాండురంగాపురం ఆలయంతో పాటు అంబికాబాగ్‌లోని సీతారామచంద్రస్వామి ఆలయాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. రాముడి పాలనా స్ఫూర్తిని నేటి రాజకీయ నాయకులు అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. త్రేతాయుగం, ద్వాపరయుగం ముగిసి ప్రస్తుతం కలికాలంలో సమాజంలో ఉన్నందున ప్రతిఒక్కరూ సత్యం, ధర్మాన్ని పాటించి సమాజ ఉన్నతికి పాటుపడాలని కోరారు.

మధురవాడ : జీవీఎంసీ ఏడో వార్డులోని ఆలయాల్లో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.మానం ఆంజనేయనగర్‌లోని లలిత త్రిపుర సుందరీదేవి సమేత


ఎంవీపీ కాలనీలో జరిగిన పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి దంపతులు

మహాకామేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త బొడ్డేపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మల్లయ్యపాలెం, స్వతంత్రనగర్ కాలనీలోనూ వేడుకలు జరిగాయి.

సాగర్‌నగర్ : సాగర్‌నగర్‌లోని సాగరేశ్వరాలయం ఆవరణలో ఉన్న రామాలయంలో జరిగిన సీతారాముల కల్యాణం వేడుకలో భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకర పాలన పోయి, ప్రజలకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు 8వ వార్డు టీడీపీ అధ్య క్షుడు చెట్టుపల్లి గోపి, మంగాదేవి, బి. దొరబాబు, లక్ష్మణరావు, శ్యామ్ పాల్గొన్నారు.సాగర్‌నగర్, రుషికొండ రామాలయాల్లోనూ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాగరేశ్వరాలయం ఎదురుగా ప్రత్యేక పెళ్లి పందిరి వేసి సీతారాముల కల్యాణం జరిపించారు. ఇస్కాన్ మందిరంలో సీతారామ లక్ష్మణ హనుమాన్ ఉత్సవ మూర్తులను ఊరేగించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణలతో అత్యంత వైభవంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు.

సింహగిరిపై ఘనంగా వేడుకలు

సింహాచలం : సింహగిరిపై ఉన్న శ్రీ సీతారామస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. తొలుత అప్పన్న ఆలయ స్థానాచార్యులు రాజగోపాల్, ప్రధానార్చకుడు ఐవి రమణాచార్యులు పర్యవేక్షణలో అర్చకులు లక్ష్మణ, ఆంజనేయ సమేత సీతారాముల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్ది వేదికపై అధిష్ఠింపజేశారు. పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనాలతో కల్యాణోత్సవానికి శ్రీకారం చుట్టారు. సింహాచల దేవస్థానం తరపున ఏఈఓ ఆనంద కుమార్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామి, అమ్మవారికి సమర్పించారు. మంగళవాయిద్యాలు మోగుతుండగా, పండితులు వేదమంత్రోచ్ఛారణలు చేయగా మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో భక్తుల రామనామ స్మరణల నడుమ కల్యాణ క్రతువు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే సింహగిరిపై ప్రధాన రాజగోపురం వద్ద గల కాశీవిశ్వేశ్వర స్వామి పంచాయతన దేవాలయంలో కూడా శ్రీరామ నవమి పురస్కరించుకుని ఆలయ అర్చకులు సీతారాముల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో అప్పన్న ఆలయ పర్యవేక్షణాధికారి పిళ్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. 98వ వార్డు పరిధిలోని పలు ఆలయాల్లోనూ శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. విజినిగిరిపాలెంలోని రామాలయంలోనూ కొండదిగువ కోమటి వీధిలోని రామాలయంలోనూ సీతారాముల కల్యాణం వైభవంగా జరిపారు. సింహాచలనగర్, సింహపురికాలనీ, కాపువీధి,పాత అడివివరంలోని ఆలయాల్లోనూ సీతారాముల కల్యాణం జరిపారు.

విశాలాక్షినగర్ : విశాలాక్షినగర్ కోదండ రామాలయంలో జరిగిన వేడుకల్లో తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ మళ్లీ ముఖ్య మంత్రి కావాలని ఆకాంక్షించారు.

అవినీతి లేని పాలన వైసీపీకే సాధ్యం

భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు


చిన నాగమయ్యపాలెంలో ప్రజలతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 17 : టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి పనికి రేటు పెట్టి మరీ లంచాలు వసూలు చేసేవారని, కానీ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత అవినీతి అన్న మాటే లేదని భీమిలి వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన పెద నాగమయ్యపాలెం, చిన నాగమయ్యపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ వలంటీర్ల వ్యవస్థ ద్వారా దళారీలు లేకుండా ప్రభుత్వ పథకాలన్నీ నేరుగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. తమ సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలి పారు. రాష్ట్ర ప్రజలు జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు దుర్గారావు మాట్లాడుతూ పదవి అంటే అధికారాన్ని అనుభవించేదిగా అవంతి చూడడం లేదని, ప్రజా సేవ కోసం భగవంతుడు తనకు ఇచ్చిన వరంగా భావిస్తున్నారని కొనియాడారు. ఎక్కడ సమస్య ఉన్నా, దాన్ని తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలని కింది స్థాయి అధికారులకు చెప్పి ఆ సమస్య పరిష్కారయ్యే వరకు నిద్రపోని వ్యక్తి అన్నారు. ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తారన్నారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థి పార్టీల మాయ మాటలు, ప్రలోభాలకు లొంగిపోవద్దని కోరారు. ప్రత్యర్థులు పెద్ద పెద్ద కార్లలో వస్తారని, వారి వెనుక మరి కొంతమంది వచ్చి డబ్బులు చూపి మాయ మాటలు చెబుతారన్నారు. వాటిని నమ్మి మోసపోవద్దని కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అవంతిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో భీమిలి మండల ఉపాధ్యక్షుడు బోని బంగారునాయుడు, నాగమయ్యపాలెం తదితర గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు నాగమయ్యపాలెంలో కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.


నాగమయ్యపాలెంలో ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న వైసీపీ అభ్యర్థి శ్రీనివాసరావు

19వ వార్డులో ఎంవీవీ విస్తృత ప్రచారం


ఫ్యాన్ గుర్తు చూపించి, ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంవీవీ సత్యనారాయణ

పెదవాల్తేరు, ఏప్రిల్ 17 : రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన జగన్‌తోనే సాధ్యమని తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన వార్డు వైసీపీ ఇన్‌చార్జి సూరాడ వెంకట లక్ష్మీ దాస్ ఆధ్వర్యంలో పెదజాలారిపేటలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ జగన్ పాలనకు మద్దతు తెలపాలన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీవీ నారాయణ, వాడమోదుల గణేష్ పాల్గొన్నారు. కాగా 22వ వార్డు శివాజీపాలెం ప్రాంతానికి చెందిన వందమంది వైసీపీలో చేరారు. వారికి లాసన్స్‌బే కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో ఎంవీవీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ మత్స్యకార నాయకుడు జీవీ రామచంద్ర సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సురేష్, యువజన కాంగ్రెస్ నాయకులు అడబాల క్రాంతి, సియాద్రి శంకర్రావు, జీవీ భద్రరావు తదితరులు ఉన్నారు.

అయోధ్యలో ఘటన అద్భుతం

పెదవాల్తేరు, ఏప్రిల్ 17 : అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ తరువాత శ్రీరామ నవమి రోజున రాముడికి పట్టాభిషేకం జరిగినట్టుగా బాల రాముని నుదుటిపై నేరుగా సూర్య కిరణాలు పడడం అద్భుతమైన ఘట్టం అని బీజేపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర అన్నారు. బుధవారం అయన నగరంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడారు. రాముడి ఆశీస్సులతో బీజేపీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని తెలిపారు.

రెండు పాకలు దగ్ధం

కొమ్మాది, ఏప్రిల్ 17 : కొమ్మాది జంక్షన్ దరి సాయిరాం కాలనీలో బుధవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పాకలు దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసింది. రెండు పాకలలో ఒక దానిలో చికెన్ షాపు నిర్వహిస్తుండగా, మరో పాకలో టెంట్ హౌస్ నిర్వహిస్తున్నారు. ప్రమాదంలో చికెన్ షాపులో ఉన్న కోళ్లతో పాటు టెంట్ హౌస్‌లో కొంత సామగ్రి కాలిపోయాయి. చిట్టివలస ఫైర్ స్టేషన్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.

'టీడీపీకి అత్యధిక మెజారిటీయే లక్ష్యం'

భీమునిపట్నం, ఏప్రిల్ 17 : టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు, మతుకుమిల్లి శ్రీభరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్న ఏకైక లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో 3వ వార్డు మిత్రపక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు గురువారం నామినేషన్ వేయనున్నారని ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు గొలగాని నరేంద్రకుమార్, అక్కరమాని దివాకర్, కంటుభుక్త రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

మధురవాడ, ఏప్రిల్ 17 : శిల్పారామంలో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. కళాకారులు సీతారామకల్యాణంతో పాటు పలు కీర్తనలకు చేసిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి.